



# నేటి దిక్సూచి

www.netidiksuchi.com

తెలుగు దినపత్రిక

TGTEL/25/A3190





ప్రచురణ. రంగారెడ్డి, సంపుటి:01 సంచిక :176 ఎడిటర్ పి. అలివేలు పేజిలు : 04, వెల. 2రూ/ ఆదివారం- 26 - జూలై- 2026

## తిరుమలకు పోటెత్తిన భక్తులు... శ్రీవారి సర్వదర్శనానికి 24 గంటల సమయం



తిరుమల కొండపై కొనసాగుతున్న భక్తుల రద్దీ

సర్వదర్శనానికి సుమారు 24 గంటల సమయం

శిలాతోరణం వరకు విస్తరించిన క్యూలైన్లు

ఒక్కరోజే రూ. 4.98 కోట్ల హుండీ ఆదాయం

అమరావతి : తిరుమల కొండపై భక్తుల రద్దీ విపరీతంగా పెరిగింది. వారాంతం కావడంతో... శ్రీవారి దర్శనం కోసం భక్తులు భారీ సంఖ్యలో తరలిరాగా, వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లోని అన్ని కంపార్ట్‌మెంట్లు నిండిపోయాయి. క్యూలైన్లు శిలాతోరణం వరకు విస్తరించాయి. టోకెన్లు లేని భక్తులకు శ్రీవారి సర్వదర్శనానికి సుమారు 20 నుంచి 24 గంటల సమయం పడుతోందని తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అధికారులు తెలిపారు. మిగతా..2లో

## ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాపై బండి సంజయ్.. 'దేశమే ముందు' అని ప్రశంస



ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాను ప్రశంసించిన బండి సంజయ్

ఇది బీజేపీ 'దేశమే ముందు' అనే సిద్ధాంతానికి నిదర్శనమన్న కేంద్రమంత్రి

పదవులు శాశ్వతం కాదని, ప్రజా విశ్వాసమే ముఖ్యమని వ్యాఖ్య

ఢిల్లీ : కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తన పదవికి రాజీనామా చేసిన నేపథ్యంలో, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ సామాజిక మాధ్యమ వేదికగా స్పందించారు. ఇది బీజేపీ అనుసరించే "దేశం మొదట, పార్టీ తర్వాత, వ్యక్తిగతం ఆఖరు" అనే మూల సిద్ధాంతానికి నిదర్శనమని ఆయన శనివారం పేర్కొన్నారు. పదవులు శాశ్వతం కాదని, ప్రజల విశ్వాసమే అత్యంత కీలకమని బండి సంజయ్ అభిప్రాయపడ్డారు. విద్యార్థి ఉద్యమ నేత స్థాయి నుంచి కేంద్ర మంత్రిగా కీలక బాధ్యతల వరకు ధర్మేంద్ర ప్రధాన్ దశాబ్దాలుగా దేశానికి అందించిన సేవలను కొనియాడుతూ, ఆయనకు కృతజ్ఞతలు తెలియజేశారు. మిగతా..2లో

## ఇందిరమ్మ టవర్స్‌కు హెల్ప్‌లైన్ ప్రారంభం


2

- క్యూర్ పరిధిలో నిర్మిస్తున్న ఇందిరమ్మ టవర్స్ ఫ్లాట్ల కోసం తెలంగాణ ప్రభుత్వం హెల్ప్‌లైన్‌ను ప్రారంభించింది.
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి 040-24603572 నంబర్‌ను ప్రారంభించారు.

హైదరాబాద్: క్యూర్ పరిధిలో నిర్మిస్తున్న ఇందిరమ్మ టవర్స్ గృహాల కోసం తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక హెల్ప్‌లైన్‌ను ప్రారంభించింది. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి 040-24603572 హెల్ప్‌లైన్‌ను ప్రారంభించారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఈ కాల్ సెంటర్ సేవలు అందుబాటులో ఉంటాయని మంత్రి తెలిపారు.

## తాగునీటి సమస్య పరిష్కారానికి
# 100 రోజుల యాక్షన్ ప్లాన్ సిద్ధం

- మిషన్ భగీరథపై మంత్రి సీతక్క రాష్ట్ర సచివాలయంలో సమీక్ష నిర్వహించారు.
- తాగునీటి సమస్యలు రాకుండా 100 రోజుల యాక్షన్ ప్లాన్ సిద్ధంగా ఉందన్నారు.


మిగతాది 2లో

హైదరాబాద్, జులై 25: మిషన్ భగీరథపై మంత్రి సీతక్క ఈరోజు(శనివారం) రాష్ట్ర సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. తాగునీటి సమస్యలు రాకుండా 100 రోజుల యాక్షన్ ప్లాన్ సిద్ధంగా ఉందన్నారు. సింగూరు, పాలేరు నీటి నిల్వలపై నిరంతరం పర్యవేక్షించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. రోజువారీ రిజర్వాయర్ల నీటిమట్టాలను సమీక్షించాలని సూచించారు. స్థానిక నీటి వనరులను వినియోగించేలా కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు. బోర్‌వెల్స్ వద్ద రీఛార్జింగ్ పిట్స్, రైన్‌వాటర్ హార్వెస్టింగ్ పనులు వేగవంతం చేయాలని తెలిపారు. గ్రామాల వారీగా వాట్సాప్ గ్రూపులతో నీటి సరఫరాపై సమాచారం అందించాలని మంత్రి సూచనలు చేశారు. మహిళా సంఘాలు, సర్పంచ్‌లు, వార్డు సభ్యుల సమన్వయంతో నీటి నిర్వహణ చేపట్టాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రజలకు తాగునీటి ఇబ్బందులు రాకూడదని మంత్రి స్పష్టం చేశారు. దేశవ్యాప్తంగా ఎల్‌నీనో పరిస్థితులు ఉన్నాయని.. ఆ ప్రభావం తెలంగాణ మీద కూడా ఉందని మంత్రి తెలిపారు. మిషన్ భగీరథ అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. తాగునీటి సమస్యలు తలెత్తకుండా ప్రతి 15 రోజులకు ఒకసారి సమీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. అశ్రద్ధ, అలసత్వం వహిస్తే ఉపేక్షించేది లేదని.. చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. 16వ ఆర్థిక సంఘం నిధులను తాగునీటి అవసరాల కోసం వెచ్చించుకోవచ్చని తెలిపారు. తాగునీటికి మొదటి ప్రాధాన్యం ఇవ్వాలని కేంద్రం గైడ్‌లైన్స్ కూడా ఇచ్చిందన్నారు. ఎక్కడైనా గ్రామాల్లో తాగునీటి సమస్యలు ఏర్పడితే ఆర్థిక సంఘం నిధులతో మంచినీటిని సరఫరా చేయాలని మంత్రి ఆదేశించారు.

## రాహుల్ పోరాటం, విద్యార్థుల ఐక్యత వల్ల కేంద్రం దిగివచ్చింది



2లో

- కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్
- అప్రజాస్వామిక విధానాలపై సాధించిన గొప్ప గెలుపన్న పొన్నం
- కేంద్రంపై ఉన్న వ్యతిరేకతకు ఇది నిదర్శనమని వ్యాఖ్య

ఢిల్లీ : కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడం విద్యార్థులు, ఉద్యమకారుల విజయమని తెలంగాణ రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు. ఇది అప్రజాస్వామిక విధానాలపై సాధించిన గొప్ప గెలుపని ఆయన అభివర్ణించారు. రాహుల్ గాంధీ పోరాటం, దేశవ్యాప్తంగా విద్యార్థులు చూపిన ఐక్యత వల్ల కేంద్ర ప్రభుత్వం దిగిరాక తప్పలేదని తెలిపారు. భవిష్యత్తులో విద్యార్థుల జీవితాలతో ఆడుకోవద్దనే బలమైన గుణపాఠం కేంద్రానికి దక్కిందని స్పష్టం చేశారు.

## మూడు కొత్త యాప్స్
# తీసుకొచ్చిన దక్షిణ రైల్వే

- మూడు డిజిటల్ యాప్స్‌ను ఆవిష్కరించిన సదరన్ రైల్వే
- రైలు సిగ్నల్ రికార్డులు, బ్లాక్ అనుమతులు, ట్రాక్ సిబ్బంది భద్రత ఇక పూర్తిగా డిజిటల్ విధానంలో!



2లో

ఢిల్లీ : రైల్వే కార్యకలాపాలను మరింత సురక్షితంగా, సమర్థవంతంగా మార్చే దిశగా దక్షిణ రైల్వే కీలక అడుగు వేసింది. తన సొంత సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన మూడు కొత్త డిజిటల్ యాప్స్‌ను సదరన్ రైల్వే ప్రారంభించింది. (ఎలక్ట్రానిక్ ట్రైన్ సిగ్నల్ రిజిస్టర్), =దీమీా (రైల్వే బ్లాక్ మేనేజ్‌మెంట్ సిస్టమ్), ఱూూ (డెలివరింగ్ ఆక్యుపేషనల్ సేఫ్టీ ఆన్ ట్రాక్) పేర్లతో రూపొందించిన ఆ యాప్స్‌ను చెన్నైలోని సౌత్ రైల్వే ప్రధాన కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో జనరల్ మేనేజర్ ఆర్.ఎన్.సింగ్ ఆవిష్కరించారు. రైల్వేలో రోజువారీ నిర్వహించే కీలక భద్రతా ప్రక్రియలను పూర్తిగా డిజిటల్ విధానంలోకి తీసుకురావడమే ఆ యాప్స్ ప్రధాన లక్ష్యంగా అధికారులు తెలిపారు. రైళ్ల సిగ్నల్ రికార్డులు నమోదు చేయడం, ఇంజినీరింగ్ పనుల కోసం బ్లాక్ అనుమతులు మంజూరు చేయడం, ట్రాక్‌లపై పనిచేసే సిబ్బంది భద్రతను పర్యవేక్షించడం వంటి అంశాలు ఇకపై ఈ యాప్స్ ద్వారా జరగనున్నాయి. ఈ సందర్భంగా మాట్లాడిన సదరన్ రైల్వే జనరల్ మేనేజర్

## నకిలీ వెబ్‌సైట్లు చూసి మోసపోవద్దు... విమాన ప్రయాణికులకు కేంద్రం హెచ్చరిక


2లో

- ఎయిర్ సువిధ 2.0 పేరుతో నకిలీ వెబ్‌సైట్లు మోసాలకు పాల్పడుతున్నాయన్న కేంద్రం
- ఈ సేవలు పూర్తిగా ఉచితమని, ఎలాంటి రుసుము చెల్లించొద్దని ప్రభుత్వం స్పష్టీకరణ
- వ్యక్తిగత వివరాలు ఇచ్చే ముందు వెబ్‌సైట్ ఖ=ాను సరిచూసుకోవాలని సూచన
- ఎబోలా వ్యాప్తి నేపథ్యంలో ప్రయాణికుల ఆరోగ్య పర్యవేక్షణకు ఈ పోర్టల్ ఏర్పాటు
- వివిధ ఏజెన్సీలతో రియల్ టైమ్ డేటా షేరింగ్ కోసం ఆధునిక వ్యవస్థ

## ప్రధాన్ రాజీనామాను స్వాగతిస్తున్నా
## విద్యావ్యవస్థ పునర్నిర్మాణంలో ఇది తొలి అడుగు

- ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాను స్వాగతించిన రాహుల్‌గాంధీ
- దేశవ్యాప్తంగా విద్యార్థుల పోరాటం చూసి గర్విస్తున్నామని వెల్లడి



ఢిల్లీ : కేంద్ర విద్యాశాఖ మంత్రి పదవికి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడాన్ని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ స్వాగతించారు. ప్రధాన్ రాజీనామాతో దేశ విద్యావ్యవస్థ పునర్నిర్మాణంలో తొలి అడుగు పడిందని వ్యాఖ్యానించారు. దేశవ్యాప్తంగా విద్యార్థులు చేసిన పోరాటాన్ని చూసి గర్విస్తున్నామని అన్నారు. వీధుల్లోకి వచ్చి పోరాడిన యువతకు, విద్యార్థులకు ఆయన అభినందనలు తెలియజేశారు. కేంద్ర మంత్రి ప్రధాన్ రాజీనామా చేసినప్పటికీ, మరో రెండు డిమాండ్ మిగిలే ఉన్నాయని రాహుల్ అన్నారు. విద్యార్థులకు ప్రధాని మోదీ క్షమాపణ చెప్పాలని, నిరసనకారులపై జరిగిన లాఠీఛార్జీపై విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. ఇప్పుడు కేంద్ర ప్రభుత్వాన్ని కూల్చేందుకు సమయం ఆసన్నమైందని రాహుల్‌గాంధీ అన్నారు. "ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడం దేశ విద్యావ్యవస్థ పునర్నిర్మాణంలో కీలక ముందడుగు. ప్రజాస్వామ్యం, దేశ భవిష్యత్తు, రాజ్యాంగ పరిరక్షణ కోసం వీధుల్లోకి వచ్చి పోరాడిన ప్రతి విద్యార్థికి నా అభినందనలు. మిమ్మల్ని చూస్తుంటే నాకు ఎంతో గర్వంగా ఉంది. కేంద్రం చేతిలో దాడులు, అణచివేతకు గురవుతున్న రైతులు, కార్మికులు, పేదలు మిగతా..2లో

## ఏపీలో పెరుగుతున్న కరోనా కేసులు..
## మరో ఏడుగురికి పాజిటివ్


2

- ఏపీలో విస్తరిస్తున్న కరోనా మహమ్మారి
- 39కి చేరిన యాక్టివ్ కేసుల సంఖ్య
- కరోనా పరీక్షల సంఖ్యను పెంచాలని ఆరోగ్య శాఖ అధికారుల ఆదేశం

అమరావతి : ఏపీలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య మళ్లీ పెరుగుతోంది. తాజాగా మరో 7 కొత్త కేసులు నమోదు కావడంతో, ఇప్పటివరకు ఉన్న మొత్తం యాక్టివ్ కేసుల సంఖ్య 39కి చేరింది. బాధితులందరినీ వెంటనే వైద్యుల పర్యవేక్షణలో ఉంచి చికిత్స అందిస్తున్నారు. వైరస్ వ్యాప్తిని అరికట్టేందుకు వీరితో ప్రైమరీ కాంటాక్ట్‌లో ఉన్న వారిని గుర్తించే ప్రక్రియను ఆరోగ్య శాఖ సిబ్బంది వేగవంతం చేశారు. ఆరోగ్య శాఖ అధికారులు జారీ చేసిన ప్రధాన సూచనలు: పరిస్థితిని సమీక్షించిన అధికారులు...

## పొగాకు సంక్షోభంపై కేంద్రం దృష్టి.. శాశ్వత పరిష్కారానికి
# సీఎం చంద్రబాబు పట్టు

- పొగాకు రైతుల సమస్యలపై రంగంలోకి దిగిన కేంద్ర ప్రభుత్వం
- తాత్కాలిక ఉపశమనం కాదు, శాశ్వత పరిష్కారం కావాలన్న సీఎం
- రైతులను ఆదుకునేందుకు కేంద్ర బృందం మూడు ప్రతిపాదనలు
- బయ్యర్లతో కేంద్ర మంత్రి పెమ్మసాని చర్చలు.. సోమవారం మరోసారి సమావేశం



అమరావతి : రాష్ట్రంలోని పొగాకు రైతులు ఎదుర్కొంటున్న తీవ్ర సంక్షోభంపై కేంద్ర ప్రభుత్వం దృష్టి సారించింది. ముఖ్యమంత్రి చంద్రబాబు జరిపిన నిరంతర సంప్రదింపుల ఫలితంగా కేంద్ర వాణిజ్య మంత్రిత్వ శాఖ ఉన్నతస్థాయి బృందాన్ని రాష్ట్రానికి పంపింది. శనివారం కర్నూలు జిల్లా పర్యటనకు బయలుదేరే ముందు ముఖ్యమంత్రి చంద్రబాబుతో కేంద్ర వాణిజ్య శాఖ అదనపు కార్యదర్శి నితిన్ కుమార్ యాదవ్, డైరెక్టర్ మౌనికా గౌర్ భేటీ అయ్యారు. ఈ కీలక సమావేశంలో కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, మిగతా..2లో

## ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు సమన్వయంతో పని చేయాలి



2

- ఇరిగేషన్ అడ్వైజరీ బోర్డ్ మీటింగ్ లు నిర్వహించి ప్రస్తుత పరిస్థితులపై రైతులకు అవగాహన కల్పించాలని సూచన
- మెరక ప్రాంత రైతులు ఆరుతడి పంటలకే ప్రాధాన్యత ఇవ్వాలి : నిమ్మల

అమరావతి : రైతుల ప్రయోజనాలను రక్షించేందుకు ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు సమన్వయంతో పని చేయాలని గోదావరి, కృష్ణా డెల్టాల ఇరిగేషన్ సీఈలు, ఎస్ఈలతో నిర్వహించిన టెలీ కాన్ఫరెన్స్ లో జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు సూచించారు. టెలీ కాన్ఫరెన్స్ లో ఇరిగేషన్ సలహాదారు వెంకటేశ్వరరావు, ఈఎన్సీ నరసింహమూర్తి పాల్గొన్నారు. 55 లక్షలు మంది ప్రజలకు తాగునీరు : గతంలో ఎప్పుడూ లేని విధంగా సీలేరు జలాలను

మొదటి పేజి తరువాయి

## తిరుమలకు పోటెత్తిన భక్తులు...
# శ్రీవారి సర్వదర్శనానికి 24 గంటల సమయం

నిన్న శుక్రవారం (జులై 24) ఒక్కరోజే 78,721 మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. భక్తులు సమర్పించిన కానుకల ద్వారా హుండీ ఆదాయం రూ. 4.98 కోట్లుగా నమోదైంది. శ్రీవారికి 38,018 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు. టీటీడీ లడ్డూ విక్రయాల ద్వారా 4.37 లక్షల లడ్డూలను భక్తులకు అందజేసింది. అదేవిధంగా, అన్నప్రసాద కేంద్రాల్లో 2.87 లక్షల మంది భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరించారు. కొండపై ఉన్న వైద్య కేంద్రాల్లో 3,682 మందికి వైద్య సేవలు అందించారు. రేపు ఆదివారం కావడంతో భక్తుల రద్దీ మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో తిరుమల యాత్రకు వచ్చే భక్తులు ఈ రద్దీని దృష్టిలో ఉంచుకుని తమ ప్రయాణాన్ని ప్రణాళిక చేసుకోవాలని సూచిస్తున్నారు.

## ఏపీలో పెరుగుతున్న కరోనా కేసులు..
# మరో ఏడుగురికి పాజిటివ్

జిల్లాల వారీగా ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రత్యేక వార్డులను సిద్ధం చేయాలని ఆదేశించారు. కరోనా పరీక్షల సంఖ్యను పెంచాలని సూచించారు. ఎవరికైనా జ్వరం, దగ్గు, గొంతు నొప్పి వంటి లక్షణాలు కనిపిస్తే నిర్లక్ష్యం చేయకుండా వెంటనే సమీపంలోని ఆరోగ్య కేంద్రంలో పరీక్షలు చేయించుకోవాలని స్పష్టం చేశారు. ప్రజలందరూ ముందస్తు జాగ్రత్తలు పాటించాలని అధికారులు కోరారు. రద్దీగా ఉండే ప్రదేశాల్లో తప్పనిసరిగా మాస్కులు ధరించడం, సామాజిక దూరం పాటించడం, చేతులను తరచూ పరిశుభ్రంగా ఉంచుకోవడం చేయాలని తెలిపారు. ముఖ్యంగా వృద్ధులు, దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలు ఉన్నవారు మరింత జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు.

## రాహుల్ పోరాటం, విద్యార్థుల
## ఐక్యత వల్ల కేంద్రం దిగివచ్చింది: పొన్నం ప్రభాకర్

కేంద్రంలో బీజేపీ ప్రభుత్వ పతనానికి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామానే మొదటి మెట్టు అని పొన్నం ప్రభాకర్ విమర్శించారు. విద్యార్థుల నిరసనలను అణచివేసేందుకు విద్యుత్ సరఫరా నిలిపివేసి, మెట్రో సేవలు బంద్ చేసి, లాఠీ ఛార్జీలు జరిపినా వెరవకుండా వేలాది మంది విద్యార్థులు ధర్నాలో పాల్గొనడం కేంద్రంపై ఉన్న తీవ్ర వ్యతిరేకతకు నిదర్శనమని అన్నారు. ఉద్యమించి విజయం సాధించిన విద్యార్థులందరికీ శుభాకాంక్షలు తెలుపుతూ, భవిష్యత్తులోనూ ప్రజావ్యతిరేక విధానాలపై ఇదే రీతిలో ఐక్యంగా పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు.

## తాగునీటి సమస్య పరిష్కారానికి
# 100 రోజుల యాక్షన్ ప్లాన్ సిద్ధం

ఎలాంటి పరిస్థితులు ఎదురైనా తాగునీరు ఇవ్వలేని పరిస్థితుల్లో ఉండొద్దన్నారు. పైప్ లీకేజీలు, రిపేర్ల కారణంగా ఏదైనా ఒక రోజు నీటిని సరఫరా చేయలేని పరిస్థితుల్లో.. గ్రామస్థులకు ముందుగానే సమాచారం ఇవ్వాలని, అందుకు అనుగుణంగా ప్రజలు సంసిద్ధంగా ఉంటారని చెప్పారు. ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో మిషన్ భగీరథ ఇంజనీర్లు మరింత జవాబుదారితనంగా ఉండాలని తెలిపారు. 2023లో కూడా ఇలాంటి పరిస్థితి ఎదురైనప్పుడు సమర్థవంతంగా పనిచేసి ఎక్కడా తాగునీటి సమస్య లేకుండా చేశామని గుర్తుచేశారు. ఎల్‌నినో పరిస్థితులను సవాళ్లుగా తీసుకొని ఎలాంటి సమస్యలు లేకుండా అధిగమించాలని అధికారులకు సీతక్క సూచించారు. కొన్ని గ్రామాల్లో పరిస్థితులు కాస్త ప్రతికూలంగా ఉన్నాయని.. అక్కడ వారం రోజులలోపు ప్రత్యామ్నాయ ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు. మిషన్ భగీరథతో అనుసంధానం చేయని ఆదివాసి గిరిజన గ్రామాల్లో ఏఈలు పర్యటించి వారం రోజుల్లో నివేదిక సమర్పించాలన్నారు. మండల వారీగా సర్పంచ్‌లతో ఏఈలు సమావేశం కావాలని.. మండలంలో జరుగుతున్న మంచినీటి సరఫరాపై సమీక్షా సమావేశం నిర్వహించాలని మంత్రి సీతక్క ఆదేశించారు.

# ఇందిరమ్మ టవర్స్‌కు హెల్ప్‌లైన్ ప్రారంభం

తెలుగు, హిందీ, ఇంగ్లీష్, ఉర్దూ భాషల్లో దరఖాస్తుదారులకు సమాచారం అందించనున్నారు. దరఖాస్తు ప్రక్రియను సులభతరం చేస్తూ, ఆధార్ కార్డు ఒక్కటే సరిపోతుందని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు. దరఖాస్తు సమయంలో ఇతర పత్రాలు సమర్పించాల్సిన అవసరం లేదని తెలిపారు. అయితే, రూ.10 వేల ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ ను యూపీఐ లేదా నెట్ బ్యాంకింగ్ ద్వారా మాత్రమే చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. ఒకవేళ ఫ్లాట్ కేటాయించకపోతే అదే బ్యాంకు ఖాతాకు ఈ మొత్తం తిరిగి జమ చేయనున్నట్లు వెల్లడించారు. క్యూర్ పరిధిలో కనీసం 10 సంవత్సరాలు నివాసం ఉండాలని మంత్రి తెలిపారు. కుటుంబ వార్షిక ఆదాయం రూ.6 లక్షల లోపు ఉండాలన్నారు. ఒక కుటుంబం నుంచి ఒకే దరఖాస్తు మాత్రమే స్వీకరిస్తారని పేర్కొన్నారు. అలాగే క్యూర్ లేదా ఔటర్ రింగ్ రోడ్ పరిధిలో ఇప్పటికే సొంత ఇల్లు లేదా స్థలం ఉన్నవారు ఈ పథకానికి అర్హులు కాదని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు. అర్హుల సంఖ్య అందుబాటులో ఉన్న ఫ్లాట్ల కంటే ఎక్కువగా ఉంటే లాటరీ విధానంలో కేటాయింపులు చేపడతారని తెలిపారు. ఇందిరమ్మ టవర్స్‌లో ఫ్లాట్ ధర రూ.40 లక్షల నుంచి రూ.60 లక్షల వరకు ఉండగా, ప్రభుత్వం రూ.5 లక్షల సబ్సిడీ అందిస్తుందని స్పష్టం చేశారు. మిగిలిన మొత్తంలో లబ్ధిదారుడు తన వాటాగా రూ.6 లక్షలు చెల్లించాల్సి ఉంటుందని మంత్రి పొంగులేటి తెలిపారు.

## ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాపై
## బండి సంజయ్.. 'దేశమే ముందు' అని ప్రశంస

ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో ప్రజాస్వామ్యం అంటే ప్రజల గొంతుకను వినడం, వారి అభిప్రాయాలను గౌరవించడమేనని బండి సంజయ్ వివరించారు. క్లిష్ట సమయాల్లో బాధ్యతను స్వీకరించే ధైర్యం ప్రదర్శించడమే నిజమైన నాయకత్వ లక్షణమని పేర్కొన్నారు. పరీక్షల నిర్వహణలో ఎదురైన అవకతవకలపై విద్యార్థుల ఆందోళనల నేపథ్యంలో, ప్రజాభిప్రాయానికి విలువనిస్తూ ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడం ఆయన నైతిక విలువలకు నిదర్శనమని కొనియాడారు. నీట్-యూజీ సహా పలు పరీక్షల్లో ప్రశ్నాపత్రాల లీకేజీ ఆరోపణలపై కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ)తో పాటు విద్యార్థులు దేశవ్యాప్తంగా నిరసనలు వ్యక్తం చేస్తున్న విషయం విదితమే. ఈ పరిణామాల మధ్యే ధర్మేంద్ర ప్రధాన్ శనివారం తన రాజీనామా లేఖను సమర్పించారు. కాగా, ఇది ప్రజాస్వామ్య పోరాట ఫలితమని, యువత ఉద్యమానికి లభించిన విజయమని ప్రతిపక్ష నేతలు అభివర్ణిస్తున్నారు.

## విద్యార్థుల అన్ని డిమాండ్లకు కేంద్రం ఓకే
# ఆందోళనను విరమించిన సీజేపీ

విద్యార్థులపై క్రమంగా కేసులు ఎత్తివేస్తామన్న ప్రభుత్వం

ఆత్మహత్య చేసుకున్న విద్యార్థుల కుటుంబాలకు అండగా ఉంటామని హామీ

చర్చలు సఫలంతో ఆందోళన విరమించాలని సీజేపీ నిర్ణయం

ఢిల్లీ : నీట్ ప్రశ్నపత్రం లీకేజీ వ్యవహారంపై శనివారం కేంద్రం, కాక్రోచ్ జనతా పార్టీ(సీజేపీ) మధ్య జరిగిన చర్చలు ఎట్టకేలకు సఫలమయ్యాయి. సీజేపీ డిమాండ్లను కేంద్ర ప్రభుత్వం అంగీకరించింది. విద్యార్థులపై పెట్టిన కేసులను క్రమంగా ఎత్తివేస్తామని కేంద్ర మంత్రి జేపీ నడ్డా ప్రకటించారు. ఢిల్లీ, మిగతా రాష్ట్రాల్లో నమోదైన కేసులు ఎత్తివేస్తామని, భవిష్యత్తులోనూ ఎవరినీ కేసులతో వేధించబోమని స్పష్టం చేశారు. అలాగే, బాధిత కుటుంబాలకు పరిహారంపై చర్చించామని, ఆత్మహత్య చేసుకున్న విద్యార్థుల కుటుంబాలకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. భవిష్యత్తులో పరీక్షల నిర్వహణ విషయంలో సీజేపీతో చర్చిస్తామని వెల్లడించారు. ఢిల్లీలోని కాన్‌స్టిట్యూషనల్ క్లబ్‌లో కేంద్రం, సీజేపీ మధ్య జరిగిన మూడో విడత చర్చల్లో కేంద్రమంత్రులు జేపీ నడ్డా, జితేంద్రసింగ్, సీజేపీ ప్రతినిధులు సౌరవ్ దాస్, అశుతోష్ రంకా పాల్గొన్నారు. సుదీర్ఘ చర్చల అనంతరం సమావేశ వివరాలను సంయుక్తంగా మీడియాకు వెల్లడించారు. "నాలుగు పాయింట్ల ప్రధాన సారాంశం ఏమిటంటే నిరసనకారులపై ఎలాంటి చర్యలు తీసుకోకూడదు. ఎఫ్ఐఆర్ నమోదు చేయకూడదు. ఒకవేళ ఎఫ్ఐఆర్ నమోదు చేసి ఉంటే వాటిని ఉపసంహరించుకోవాలి. ఈ కేసులు ఢిల్లీ పోలీసుల ద్వారా నమోదైనా లేదా బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఎక్కడ నమోదైనా సరే ఆ ఎఫ్ఐఆర్ కాపీలను మేము వారికి అందిస్తాం. నిరసనల సమయంలో ఆందోళనకారులపై నమోదైన కేసులను ఉపసంహరించుకోవడానికి, వారిపై ఎలాంటి తదుపరి చర్యలు తీసుకోకుండా ఉండటానికి ప్రభుత్వం అంగీకరించింది. భవిష్యత్తులో కూడా ఆందోళనల నిర్వాహకులు, నిరసనకారులపై ఈ కార్యకలాపాలకు సంబంధించి ఎలాంటి కేసులు నమోదు చేయకూడదని మేము అంగీకరించాం. వారు ప్రస్తావించిన రెండో అంశం పరిహారానికి సంబంధించినది. ఈ పరిహారం చెల్లింపుపై ప్రభుత్వం తన వైఖరిని చాలా స్పష్టంగా తెలియజేసింది. నిబంధనలు లోబడి సాధ్యమైనంత పరిహారాన్ని అందిస్తాం."

– జేపీ నడ్డా, కేంద్ర మంత్రి

'ఆందోళనకారులు తిరిగి ఇళ్లకు వెళ్లిపోండి'

మరోవైపు, చర్చలు సఫలం కావడంతో ఆందోళన విరమిస్తున్నట్లు కాక్రోచ్ జనతా పార్టీ ప్రకటించింది. కేంద్రం తమ డిమాండ్లు నెరవేరుస్తామని మంగళవారం నాటికి గ్యారంటీ ఇస్తామని ప్రకటించడంతో ఆందోళనలు విరమిస్తున్నట్లు సీజేపీ ప్రతినిధులు సౌరవ్ దాస్, అశుతోశ్ రంకా ప్రకటించారు. మరోవైపు, తమ ఐదు సూత్రాల డిమాండ్ల పత్రాన్ని ప్రభుత్వానికి సీజేపీ ప్రతినిధులు సమర్పించారు. నాలుగు వారాల తర్వాత తదుపరి విడత చర్చలు జరపనున్నట్లు పేర్కొన్నారు. ఈ విషయంపై సీజేపీ ప్రతినిధి అశుతోశ్ రాంకా మాట్లాడారు. "మేము నీట్ బాధితుల కుటుంబాలకు కోటి రూపాయల పరిహారం డిమాండ్ చేశాం.

# పొగాకు సంక్షోభంపై కేంద్రం దృష్టి.. శాశ్వత పరిష్కారానికి సీఎం చంద్రబాబు పట్టు

మొదటి పేజి తరువాయి

రాష్ట్ర మంత్రులు గొట్టిపాటి రవికుమార్, డీబీవీ స్వామి, వ్యవసాయ, మార్క్‌ఫెడ్ ఉన్నతాధికారులు, టొబాకో బోర్డు ప్రతినిధులు పాల్గొన్నారు. పొగాకు రైతులను ఆదుకునేందుకు రూపొందించిన మూడు కీలక ప్రతిపాదనలపై కేంద్ర బృందం సీఎంతో చర్చించింది. వడ్డీ లేని వర్కింగ్ క్యాపిటల్ రుణాలు, ప్రోత్సాహకాలు, ధర లోటు భర్తీ వంటి అంశాలు ఈ ప్రతిపాదనల్లో ఉన్నాయి. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ, ఏ నిర్ణయం తీసుకున్నా రైతుల ప్రయోజనాలకే పెద్దపీట వేయాలని స్పష్టం చేశారు. ఏటా ఇదే సమస్య పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారం కనుగొనాలని సూచించారు. "తాత్కాలిక ఉపశమన చర్యలతో సరిపెట్టకుండా, స్వల్ప,



మధ్య, దీర్ఘకాలిక వ్యూహాలతో ఒక సమగ్ర విధానాన్ని రూపొందించాలి. రైతులు, బయ్యర్లు, టొబాకో బోర్డు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు.. అందరి సమష్టి బాధ్యతతోనే ఇది సాధ్యం" అని ఆయన అభిప్రాయపడ్డారు. పంటను నిల్వ ఉంచుకుని ధరలు స్థిరపడ్డాక అమ్ముకునే అవకాశాలను పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. చర్చలను ముందుకు తీసుకెళ్లి, పరిష్కారం కనుగొనాలని కేంద్ర మంత్రి పెమ్మసానికి సూచించారు. సీఎం సూచనల మేరకు, కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, కేంద్ర ప్రభుత్వ అధికారులతో కలిసి పొగాకు బయ్యర్లతో వర్చువల్ సమావేశం నిర్వహించారు. రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వాలు సిద్ధంగా ఉన్నాయని, బయ్యర్లు కూడా సహకరించాలని కోరారు. తదుపరి చర్చల కోసం సోమవారం మరోసారి సమావేశం కావాలని నిర్ణయించారు. ఈ భేటీలో పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు పాల్గొని రైతుల కష్టాలను కేంద్ర ప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లారు.

# ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు సమన్వయంతో పని చేయాలి

మొదటి పేజి తరువాయి

గోదావరి డెల్టా ఖరీఫ్ అవసరాల కోసం వినియోగిస్తున్నామని తెలిపారు. పుష్కర కాలువ, ఏలేరు వ్యవస్థ ద్వారా వచ్చే నీటిని తాగునీటి అవసరాలకు, ఆరుతడి పంటలకే వినియోగించాలని సూచించారు. పుష్కర కాలువ, ఏలేరు వ్యవస్థ ద్వారా తూర్పుగోదావరి, కాకినాడ, విశాఖ జిల్లాల్లో సుమారు 55 లక్షల మంది ప్రజలకు తాగునీరు అందించాల్సి ఉందని వివరించారు. ఆరుతడి పంటలకే మొదటి ప్రాధాన్యత : గోదావరి డెల్టా ఆయకట్టు రైతులు సాగు కొనసాగించేందుకు, అన్ని జాగ్రత్త చర్యలూ తీసుకోవాలని చంద్రబాబు సూచించారని మంత్రి అన్నారు. డెల్టాలో మెరక ప్రాంత రైతులు ఆరుతడి పంటలకే ప్రాధాన్యత ఇవ్వాలని మంత్రి నిమ్మల రామానాయుడు ఆదేశించారు. అందుబాటులో ఉన్న నీటిని పొదుపుగా, శాస్త్రీయ పద్ధతిలో వినియోగించి ప్రతి నీటి బొట్టునూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. గోదావరి సెంట్రల్, ఈస్టర్న్, వెస్టర్న్ డెల్టాల ప్రధాన కాలువల్లో నీటి ప్రవాహానికి అడ్డంకులు లేకుండా వీడ్ తొలగించాలన్నారు. ఖరీఫ్ పంట పూర్తయ్యే వరకు ఓఅండ్ఎం పనులు కొనసాగిస్తూ, రైతులు, సాగునీటి సంఘాల సహకారంతో ఆయకట్టుకు సాగునీటిని అందించాలని సూచించారు. పోలవరం కుడి ప్రధాన కాలువ ద్వారా వచ్చే నీటిని దుర్వినియోగం కాకుండా, కృష్ణా డెల్టాకు అందేలా అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. గోదావరి, కృష్ణా డెల్టాల్లోని 10 జిల్లాల కలెక్టర్ల ఆధ్వర్యంలో ఇరిగేషన్ అడ్వైజరీ బోర్డ్ మీటింగ్ లు నిర్వహించి ప్రస్తుత పరిస్థితులపై రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఎల్ నినో క్లిష్ట సమయంలో ఇరిగేషన్ శాఖల పైస్థాయి నుంచి కింది స్థాయి వరకు అధికారులు అందరూ అందుబాటులో ఉండేలా సెలవులు రద్దు చేస్తున్నామన్నారు. కృష్ణా డెల్టా పరిధిలో నాగార్జున సాగర్ రిజర్వాయర్ కు నీళ్లు నిండకుండా, వరిసాగు చేస్తే భవిష్యత్ లో పంట మొత్తం




నష్టపోతుందన్నారు. పట్టిసీమ నుంచి వచ్చే నీటిని కేవలం తాగునీటి అవసరాలకు, ఆరుతడి పంటలకు మాత్రమే వినియోగించాలన్నారు. నాగార్జున సాగర్ కు ఈ సీజన్ లో నీళ్లు రాకపోతే 2027 జూన్ వరకు పులిచింతల, పట్టిసీమ నీళ్లను తాగునీటికే భద్రపరచుకోవాలని మంత్రి నిమ్మల రామానాయుడు ఆదేశించారు.

# మూడు కొత్త యాప్స్ తీసుకొచ్చిన దక్షిణ రైల్వే

మొదటి పేజి తరువాయి




ఆర్ఎన్.సింగ్, సాంకేతికత అనేది కేవలం ఆధునికీకరణకే పరిమితం కాకుండా, క్షేత్రస్థాయి సిబ్బందికి ఉపయోగపడేలా ఉండాలని అన్నారు. సిబ్బంది పనిని సులభతరం చేయడం, మానవ తప్పిదాలను తగ్గించడం, ప్రాణ భద్రతను పెంపొందించడం లక్ష్యంగా ఆ యాప్స్‌ను రూపొందించినట్లు వెల్లడించారు.

### యాప్ ప్రత్యేకతలు

రైల్వే స్టేషన్లలో ఇప్పటివరకు ట్రైన్ సిగ్నల్ రిజిస్టర్లను కాగితాలపై నిర్వహించే పద్ధతి అమలులో ఉంది. వ-ూ= యాప్ ద్వారా ఈ విధానాన్ని పూర్తిగా డిజిటల్‌గా మార్చనున్నారు. రైళ్ల రాకపోకలకు సంబంధించిన వివరాలు ఆటోమేటిక్‌గా నమోదు కావడంతో పాటు, సమయాన్ని కూడా సిస్టమ్ స్వయంగా భద్రపరుస్తుంది. దీంతో కాగితాల వినియోగం తగ్గడమే కాకుండా, మానవ తప్పిదాలు కూడా తగ్గే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. భవిష్యత్తులో అన్ని రకాల రైలు నిర్వహణ వ్యవస్థలతో ఈ యాప్ అనుసంధానం కానుంది. దీంతో రైల్వే కార్యకలాపాల్లో మరింత పారదర్శకత, వేగం పెరగనుంది.

### పూర్తిగా పేపర్‌లెస్ వ్యవస్థ

రైల్వేలో ఇంజినీరింగ్, విద్యుత్, సిగ్నల్, టెలికమ్యూనికేషన్ పనుల కోసం ట్రాక్‌పై తాత్కాలికంగా రైళ్ల రాకపోకలను నిలిపివేయడానికి బ్లాక్ అనుమతులు అవసరం అవుతాయి. ప్రస్తుతం వీటిలో పలు ప్రక్రియలు మాన్యువల్‌గా జరుగుతున్నాయి. =దీమీ యాప్ ద్వారా బ్లాక్ కోసం దరఖాస్తు చేయడం నుంచి, అనుమతి, పొడిగింపు, రద్దు, పనులు పూర్తయినట్లు నమోదు చేసే వరకు అన్ని ప్రక్రియలు పేపర్‌లెస్ విధానంలో జరుగుతాయి. ఈ యాప్‌లో ప్రత్యేక డ్యాష్‌బోర్డులు, ఓటీపీ ఆధారిత ధ్రువీకరణ, పనితీరు నివేదికలు, జియో ఫీచర్లు వంటి సదుపాయాలు అందుబాటులో ఉంటాయి. అంతేకాకుండా, ఈ యాప్‌ను వ-ూ=తో అనుసంధానం చేయడం ద్వారా రైల్వే అధికారులు ఒకే వేదికపై పలు వివరాలను తెలుసుకునే అవకాశం ఉంటుంది. దీంతో సమన్వయం మెరుగుపడి, నిర్ణయాలు వేగంగా తీసుకునే వీలు కలుగుతుందని సదరన్ రైల్వే తెలిపింది.

### ట్రాక్ సిబ్బందికి రక్షణగా

రైల్వే ట్రాక్‌లపై పనిచేసే సిబ్బంది భద్రత కోసం ఖూూ యాప్‌ను ప్రత్యేకంగా రూపొందించారు. ఆ యాప్ సిగ్నల్ వ్యవస్థ నుంచి రైళ్ల కదలికలకు సంబంధించిన రియల్‌టైమ్ సమాచారాన్ని సేకరిస్తుంది. అదే సమయంలో, క్షేత్రస్థాయి సిబ్బంది జీపీఎస్ లొకేషన్‌ను గుర్తిస్తుంది. రైలు సమీపిస్తున్న సమయంలో ముందుగానే పసుపు, ఎరుపు రంగుల్లో హెచ్చరికలు జారీ చేయడం ఆ యాప్ ప్రత్యేకత. అంతేకాకుండా, శబ్దం, కాంతి, వైబ్రేషన్, పలు భాషల్లో వాయిస్ అలర్ట్‌లు, అత్యవసర ూూ సదుపాయం వంటి భద్రతా ఫీచర్లను కూడా ఇందులో అందుబాటులో ఉంచారు. దీంతో ట్రాక్‌లపై పనిచేసే ఉద్యోగులు ప్రమాదాలను ముందుగానే గుర్తించి అప్రమత్తం అయ్యే అవకాశం ఉంటుంది. ముఖ్యంగా రద్దీ మార్గాల్లో పనిచేసే ట్రాక్ మెయింటెనెన్స్ సిబ్బందికి ఆ యాప్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అధికారులు పేర్కొన్నారు. మూడు యాప్స్ అమల్లోకి రావడం ద్వారా రైల్వే ఉద్యోగుల భద్రత మరింత మెరుగుపడటంతో పాటు, మాన్యువల్ పనిభారం కూడా తగ్గనుంది. రియల్‌టైమ్ సమాచారంతో వేగంగా నిర్ణయాలు తీసుకునే అవకాశం పెరగనుంది. స్టేషన్ మేనేజర్లు, కంట్రోలర్లు, ఇంజినీరింగ్, సిగ్నల్, టెలికమ్యూనికేషన్, ట్రాక్ నిర్వహణ సిబ్బంది ఆ యాప్స్ వల్ల నేరుగా ప్రయోజనం పొందనున్నారు.


# నకిలీ వెబ్‌సైట్లు చూసి మోసపోవద్దు... విమాన ప్రయాణికులకు కేంద్రం హెచ్చరిక

మొదటి పేజి తరువాయి

ఢిల్లీ : అంతర్జాతీయ ప్రయాణికుల కోసం ఉద్దేశించిన 'ఎయిర్ సువిధ 2.0' పోర్టల్ పేరుతో కొన్ని నకిలీ వెబ్‌సైట్లు మోసాలకు పాల్పడుతున్నాయని, ప్రయాణికులు అప్రమత్తంగా ఉండాలని కేంద్ర ప్రభుత్వం శనివారం హెచ్చరించింది. ఈ నకిలీ సైట్లు ప్రయాణికుల నుంచి వ్యక్తిగత వివరాలు సేకరించి, వారిని పేమెంట్ గేట్‌వేలకు మళ్లించి డబ్బులు వసూలు చేస్తున్నాయని కేంద్ర పౌర విమానయాన మంత్రిత్వ శాఖ తన ప్రకటనలో పేర్కొంది. ఎయిర్ సువిధ 2.0 సేవలు పూర్తిగా ఉచితమని, సెల్ఫ్-డిక్లరేషన్ ఫారం సమర్పించడానికి ఎలాంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదని మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. ప్రయాణికులు తమ వ్యక్తిగత లేదా ప్రయాణ సంబంధిత సమాచారాన్ని పంచుకునే ముందు వెబ్‌సైట్ యొక్క ఖ=ూను జాగ్రత్తగా పరిశీలించాలని సూచించింది. ఖఅతీంబజఅస్థు.ఎఅజఅశ్రీఖజఋ-ౕఅశీఅ.స్రశీజ.అఅ మాత్రమే అధికారిక పోర్టల్ అని, దీనిని మాత్రమే వినియోగించాలని కోరింది. అనధికారిక వెబ్‌సైట్లలో ఎలాంటి చెల్లింపులు చేయవద్దని, కేవలం ప్రభుత్వ అధికారిక సమాచారంపైనే ఆధారపడాలని విజ్ఞప్తి చేసింది.

### ఎందుకీ 'ఎయిర్ సువిధ 2.0'?

డెమోక్రటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో , ఉగాండా దేశాల్లో ఎబోలా/బుండిబుగ్యో వైరస్ వ్యాప్తి చెందడంతో ప్రపంచ ఆరోగ్య సంస్థ (ఔనూ) దీనిని ప్రజారోగ్య అత్యవసర పరిస్థితిగా ప్రకటించింది. ఈ నేపథ్యంలో, అంతర్జాతీయ ప్రయాణికుల ఆరోగ్య పర్యవేక్షణను పటిష్ఠం చేసేందుకు గత నెలలో కేంద్ర విమానయాన మంత్రిత్వ శాఖ, ఢిల్లీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ లిమిటెడ్ సహకారంతో 'ఎయిర్ సువిధ 2.0'ను ప్రారంభించింది.ఇది పూర్తిగా కాంటాక్ట్‌లెస్ ప్యాసింజర్ హెల్త్ సెల్ఫ్-డిక్లరేషన్ పోర్టల్. దీని ద్వారా ప్రయాణికుల ఆరోగ్య సమాచారాన్ని ఎయిర్‌పోర్ట్ హెల్త్ ఆఫీసర్, బ్యూరో ఆఫ్ ఇమ్మిగ్రేషన్, ఇంటిగ్రేటెడ్ డిసీజ్ సర్వైలెన్స్ ప్రోగ్రామ్ , రాష్ట్ర సర్వైలెన్స్ అధికారులతో రియల్ టైమ్‌లో పంచుకుంటారు. ఈ విధానం వల్ల ప్రమాదంలో ఉన్న



ప్రయాణికులను త్వరగా గుర్తించి, వారికి అవసరమైన వైద్య పర్యవేక్షణ, చికిత్స అందించడం సులభతరం అవుతుంది. ప్రయాణికులు విమానాశ్రయానికి చేరుకున్నాక భౌతికంగా ఎలాంటి ఫారాలు నింపాల్సిన అవసరం లేకుండా ఈ ప్రక్రియను రూపొందించారు.

# ప్రధాన్ రాజీనామాను స్వాగతిస్తున్నా- విద్యావ్యవస్థ పునర్నిర్మాణంలో ఇది తొలి అడుగు

మొదటి పేజి తరువాయి

– ఇలా సమాజంలోని ప్రతి వర్గానికి ఇదొక సంకేతం. ఎదిరించి నిలబడటంలోనే ధైర్యం, విజ్ఞత ఉన్నాయి . భయపడకండి, ఈ ప్రభుత్వాన్ని సాగనంపుదాం. ఇంకా రెండు డిమాండ్లు నెరవేర్చాల్సి ఉంది. మొదటిది : విద్యార్థుల వైపు వేలు లెవనెత్తి, వారిని కొట్టిన ప్రతి ఒక్కరినీ బాధ్యులను చేయాలి. రెండోది : కనీస గౌరవంతో విద్యార్థులకు ప్రధాని మోదీ బహిరంగంగా క్షమాపణ చెప్పాలి."

**- రాహుల్‌గాంధీ, లోక్‌సభ ప్రతిపక్ష నేత**

యువత దెబ్బకు కదిలిన అధికార పీఠం! బీజేపీ నేతృత్వంలోని ఎన్‌డీఏ అధికార పీఠాన్ని యువత కదిలించిందని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అన్నారు. విద్యావ్యవస్థను సరిదిద్దాలని కోరుతూ వీధుల్లోకి వచ్చి గళమెత్తిన లక్షలాది మంది యువత చివరకు విజయం సాధించారని కొనియాడారు. ఈ అవినీతి ప్రభుత్వం కారణంగా తమ బిడ్డలను కోల్పోయిన తల్లిదండ్రులకు ఇది గొప్ప ఊరట అని ఎక్స్‌లో పోస్టు చేశారు. ఇప్పటికైనా ప్రధాని నరేంద్ర మోదీ యువతరానికి



క్షమాపణలు చెప్పాలని ఖర్గే డిమాండ్ చేశారు.

### మా డిమాండ్లకు లిఖితపూర్వక హామీ ఇవ్వాల్సిందే!

నీట్ పేపర్ లీకేజీకి బాధ్యత వహిస్తూ ధర్మేంద్ర ప్రధాన్ మంత్రి పదవికి రాజీనామా చేసిన తర్వాత, కాక్రోచ్ జనతాపార్టీ (సీజేపీ) శనివారం కీలక వ్యాఖ్యలు చేసింది. తమ మూడు డిమాండ్లను తీరుస్తామని లిఖితపూర్వక హామీ ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. అలాగే ఈ రోజు సాయంత్రం 6 గంటలకు కొవ్వొత్తుల ప్రదర్శన (క్యాండిల్ మార్చ్) నిర్వహించాలని పిలుపునిచ్చింది. ఆ మూడు డిమాండ్లు ఏమిటంటే, 1. కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడం (ఇది పూర్తయ్యింది.) 2. బలవన్మరణానికి పాల్పడిన నీట్ అభ్యర్థుల కుటుంబాలకు రూ.1 కోటి పరిహారం చెల్లించాలి. 3. నిరసనకారులపై నమోదైన ఎఫ్ ఐఆర్ లు తక్షణం ఉపసంహరించుకోవాలి. ఈ మూడు డిమాండ్లను తీరుస్తామని లిఖితపూర్వకంగా అంగీకరిస్తే, తాము ఇళ్లకు వెళ్లిపోతామని సీజేపీ ప్రతినిధి అశుతోష్ రంకా పేర్కొన్నారు. ఇక కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడం అనేది ఒక సాధారణ మానవుడు సాధించిన విజయంగా సీజేపీ ప్రతినిధి అశుతోష్ రంకా అభివర్ణించారు. నీట్ పేపర్ లీకేజీపై విద్యార్థుల నిరసనలు తార స్థాయికి చేరుకున్న నేపథ్యంలో ధర్మేంద్ర ప్రధాన్ శనివారం తన పదవికి రాజీనామా చేశారు. దేశ యువత అయోమయ వలయంలో చిక్కుకోకుండా ఉండేందుకు, విద్యార్థుల విస్తృత ప్రయోజనాలను కాపాడేందుకు రాజీనామా నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు. కాగా, ఇది యువత సాధించిన విజయమని సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే పేర్కొన్నారు.

# రాహుల్ గాంధీవి పొలిటికల్ స్టంట్స్ - అధికార దాహం ఉన్న పార్టీల పట్ల జాగ్రత్త"- విద్యార్థులకు బీజేపీ హితవు

**నీట్ ఆందోళనలు- విద్యార్థులను రాహుల్ గాంధీ రెచ్చగొడుతున్నారని బీజేపీ విమర్శలు**

నీట్ పేపర్ లీకేజీపై విద్యార్థులు నిరసనలు చేస్తుంటే, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ "రెచ్చగొట్టే వ్యాఖ్యలు" చేస్తున్నారని శనివారం బీజేపీ ఆరోపించింది. తమ ఆందోళనల్లోకి చొరబడడానికి ప్రయత్నిస్తున్న 'అవకాశవాద, అధికార దాహం' గల రాజకీయ పార్టీల పట్ల అప్రమత్తంగా ఉండాలని విద్యార్థులకు, నిరసనకారులకు విజ్ఞప్తి చేసింది. బీజేపీ రాజ్యసభ ఎంపీ, అధికార ప్రతినిధి సుధాంశు త్రివేది మాట్లాడుతూ, ప్రస్తుతం జరుగుతున్న విద్యార్థుల నిరసనల్లోకి అనేక మంది 'అరాచక, విచ్ఛిన్నకర శక్తులు' చొరబడుతున్నాయని ఆరోపించారు. అలాంటి శక్తుల పట్ల జాగ్రత్తగా ఉండాలని ఆందోళన చేస్తున్న విద్యార్థులను కోరారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా కోసం విద్యార్థులు చేస్తున్న డిమాండ్ నే రాహుల్ గాంధీ పునరుద్ఘాటించిన నేపథ్యంలో బీజేపీ ఈ విధంగా ఘాటుగా స్పందించింది.

విద్యార్థుల ప్రయోజనాలే మాకు ముఖ్యం!

"విద్యార్థుల ప్రయోజనాలను కాపాడడానికి కేంద్ర ప్రభుత్వం పూర్తి సంసిద్ధతతో, నిబద్ధతతో పనిచేస్తోంది. కానీ కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ పార్లమెంట్ లో ప్రభుత్వం ప్రతిపాదించిన చర్చలో పాల్గొనకుండా, రాజకీయ స్టంట్లు చేయడంలో నిమగ్నమయ్యారు."

– సుధాంశు త్రివేది, బీజేపీ రాజ్యసభ ఎంపీ, అధికార ప్రతినిధి

రాహుల్ తన నివాసంలో కాలుకు గాయమైన ఒక యువతితో సహా నిరసన తెలుపుతున్న విద్యార్థుల బృందాన్ని కలిశారు. ఆ తర్వాత రాహుల్ మీడియాతో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ను పదవి నుంచి తొలగించాలే వారి డిమాండ్ ను సమర్థించారు. ఈ విషయంలో వెనక్కు తగ్గేదేలేదని, అది కాకుండా మరేదీ అంగీకరించమని స్పష్టం చేశారు. "భారతదేశ భవిష్యత్తు విద్యార్థులేనని, ప్రధాని మోదీ గతం మాత్రమేనని, గతం ఎప్పటికీ భవిష్యత్తుతో పోరాడలేదు" అని వ్యాఖ్యానించారు. ఈ నేపథ్యంలోనే రాహుల్ గాంధీపై త్రివేది తీవ్ర విమర్శలు చేశారు. "విద్యార్థుల ప్రయోజనాల విషయంలో కేంద్ర ప్రభుత్వం పూర్తి సంసిద్ధతతో, నిబద్ధతతో పనిచేస్తోంది. మా సీనియర్ నేతలు జేపీ నడ్డా, జితేంద్ర సింగ్ లు విద్యార్థులతో చర్చలు జరుపుతున్నారు. ఈ రోజు కూడా ఈ ఇద్దరు మంత్రులు నిరసన తెలుపుతున్న విద్యార్థులతో చర్చలు జరపనున్నారు. కానీ లోక్ సభలో ప్రతిపక్ష నాయకుడైన రాహుల్ గాంధీ కేవలం రాజకీయ స్టంట్లు చేస్తూ, ఢిల్లీలోని వివిధ ప్రాంతాల్లో రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తున్నారు. పార్లమెంట్ లో జరిగే చర్చల నుంచి పారిపోతున్నారు" అని త్రివేది ఆరోపించారు. "ప్రస్తుతం జరుగుతున్న విద్యార్థుల నిరసనల్లోకి అనేక మంది ఆరాచక, విచ్ఛిన్నకర శక్తులు చొరబడుతున్నాయి. అలాంటి శక్తుల పట్ల జాగ్రత్తగా ఉండాలని నిరసన తెలుపుతున్న విద్యార్థులకు నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

# పైప్ లైన్ వాడటానికి వీలు లేదు
## అడిషనల్ కలెక్టర్ పి.చంద్రయ్య



జైపూర్,: జైపూర్ మండలంలోని శివ్వారం గ్రామపంచాయతీ నందు త్రాగు నీటి కోసం గోదావరి నది నుండి ఏర్పాటుచేసిన పైపులైను ని సర్పంచ్ అక్రమంగా వేలం వేశారని ఫిర్యాదులు వచ్చినందున మంచిర్యాల కలెక్టర్ ఆదేశాల మేరకు శనివారం అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), విచారణ చేపట్టడం జరిగింది.గ్రామపంచాయతీని సందర్శించి గోదావరి ఒడ్డున ఉన్న పైపులైన్ ను పరిశీలించి ఈ విషయమై అధికారులు, సర్పంచ్, ఉప సర్పంచ్,వార్డు సభ్యులు, గ్రామ ప్రజల సమక్షంలో ఈ పైపులైన్ ఎవరు వాడకూడదు అని తెలపటం జరిగింది.తదుపరి గ్రామ ప్రజలందరూ ఇకపై ఎవరు కూడా ఈ పైపులైన్ వాడటానికి వీలు లేదని ఏకగ్రీవంగా ఆమోదించి తీర్మనించనైనది.అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ..సొంత ప్రయోజనాల కోసం ఈ పైప్ లైన్ ని ఎవరు ఉపయోగించకూడదని,ఒకవేళ ఎవరైనా వాడినచో వారిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని ఆర్డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించినారు.ఈ విచారణకు జిల్లా పంచాయతీ అధికారి డి.వెంకటేశ్వరరావు,ఈఈ ఆర్డబ్ల్యూఎస్ (మిషన్ భగీరథ) వెంకటేశ్వర్,డిప్యూటీ ఈఈ ఆర్డబ్ల్యూఎస్ కిరణ్,ఎంపీడీవో జి.సత్యనారాయణ,ఎంపీఓశ్రీపతి బాపు రావు,ఏఈ ఆర్డబ్ల్యూఎస్ ఎన్.రాజమల్లయ్య,సర్పంచ్ అంజన్ గౌడ్,వార్డు సభ్యులు,పంచాయతీ కార్యదర్శి సృజన,నాయకులు చల్లా విశ్వంబర్ రెడ్డి,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## లింగాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా జాదవ్ రమేష్



ఆసిఫాబాద్ : కుమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా లింగాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా జాదవ్ రమేష్ నియమితులవడంపై మండల వ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణులు, ప్రజాప్రతినిధులు, పార్టీ అభిమానులు హర్షం వ్యక్తం చేశారు.లింగాపూర్ మండల రాజకీయాల్లో విశేష అనుభవం కలిగిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ దివంగత జాదవ్ హిరామన్ సేవా స్ఫూర్తిని కొనసాగిస్తూ, ప్రజలకు అందుబాటులో ఉంటూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న జాదవ్ రమేష్‌కు పార్టీ అధిష్ఠానం ఈ బాధ్యత అప్పగించడం సముచితమని పలువురు అభిప్రాయపడ్డారు.ప్రజా సమస్యల పరిష్కారానికి కట్టుబడి, యువతను, కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ పార్టీని గ్రామ స్థాయి నుంచి బలోపేతం చేసే నాయకత్వ లక్షణాలు జాదవ్ రమేష్‌లో ఉన్నాయని జిల్లా డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణ కొనియాడారు. నాయకత్వంలో మండలంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలపడుతుందని, ప్రజలకు చేరువై సేవా కార్యక్రమాలు విస్తృతం చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా జనగణన హ్యాండ్‌బుక్
### 2027 తయారీపై జిల్లా స్థాయి శిక్షణ






ఆసిఫాబాద్ : జూలై 25, 2026: భారత జనగణన2027లో భాగంగా జిల్లా జనగణన హ్యాండ్‌బుక్ తయారీ ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం. డేవిడ్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ భవన సముదాయంలో గ్రామ, పట్టణ డైరెక్టరీల వివరాల సేకరణపై ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు.గ్రామాలు, పట్టణాల స్థాయిలో సేకరించే సమాచారాన్ని ఖచ్చితత్వంతో, నాణ్యతతో నమోదు చేయాలని, పొరపాట్లు జరగకుండా జాగ్రత్తలు తీసుకుని నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. 1951 నుంచి నిరంతరం ప్రచురితమవుతున్న జిల్లా జనగణన హ్యాండ్‌బుక్, గ్రామీణ-పట్టణ ప్రాంతాల జనాభా, సామాజిక, ఆర్థిక, మౌలిక సదుపాయాల సమాచారాన్ని అందించే ప్రామాణిక గ్రంథమని, అభివృద్ధి ప్రణాళికలు, పరిపాలన, పరిశోధన, విధాన రూపకల్పనలో కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. హ్యాండ్‌బుక్‌లో పార్ట్-ఏలో గ్రామ, పట్టణ డైరెక్టరీలు, పార్ట్-బిలో ప్రాథమిక గణన సారాంశం ఉంటాయని, విద్య, వైద్యం, తాగునీరు, పారిశుద్ధ్యం, రహదారులు, రవాణా, బ్యాంకింగ్, విద్యుత్, భూవినియోగం, సాగునీరు, వ్యవసాయం, పరిశ్రమలు, హస్తకళలు తదితర అంశాలపై సమాచారం సేకరిస్తారని వివరించారు.మొబైల్ యాప్, వెబ్ పోర్టల్, అవసరమైతే భౌతిక షెడ్యూల్ ద్వారా సమాచార సేకరణ జరుగుతుందని తెలిపారు. ఛార్జ్ అధికారుల బాధ్యతలు, ఫీల్డ్ సిబ్బంది నియామకం, యూజర్ ఐడీల సృష్టి, శిక్షణ, పర్యవేక్షణ, డేటా ధృవీకరణ, గౌరవ వేతనాల పంపిణీ, గడువులోగా పనుల పూర్తి వంటి అంశాలపై అవగాహన కల్పించారు. గ్రామ/పట్టణ కోడ్లు సక్రమంగా నమోదు చేయాలని, డూప్లికేట్ సమాచారం లేకుండా సంబంధిత శాఖల రికార్డులతో సరిపోల్చాలని సూచించారు. యూజర్ ఐడీ, పాస్‌వర్డ్‌లను గోప్యంగా ఉంచాలని, అధికారిక యాప్/పోర్టల్ మాత్రమే వినియోగించాలని, సమాచారాన్ని సోషల్ మీడియా ద్వారా పంచరాదని, పని పూర్తయిన వెంటనే లాగ్ అవుట్ చేయాలని ఆదేశించారు. ఫీల్డ్ స్థాయి సమస్యల పరిష్కారానికి సహాయ వ్యవస్థ అందుబాటులో ఉంటుందని తెలిపారు.

## బీటలు వారిన బంబారా సీసీ రోడ్డు...
### ప్రజల ప్రాణాలతో చెలగాటం




ఆసిఫాబాద్ : కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలం బంబారా గ్రామపంచాయతీ పరిధిలోని ప్రధాన సీసీ రహదారి అధ్వాన్న స్థితికి చేరింది. లక్షల రూపాయల ప్రజాధనంతో నిర్మించిన ఈ రోడ్డు భారీ పగుళ్లు, లోతైన చీలికలతో ప్రమాదకరంగా మారింది. పగుళ్లు రోజురోజుకూ పెరుగుతున్నా అధికారులు కనీస పరిశీలన చేయడం లేదని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు.రైతులు పంటలను మార్కెట్‌కు తరలించేందుకు, విద్యార్థులు పాఠశాలలు-కళాశాలలకు వెళ్లేందుకు, ఉద్యోగులు మండల కేంద్రానికి చేరుకునేందుకు ఇదే మార్గాన్ని వినియోగిస్తున్నారు. అంబులెన్స్, అగ్నిమాపక వాహనాలు వంటి అత్యవసర సేవలు కూడా ఇదే రోడ్డుపై ప్రయాణిస్తుండగా, పగుళ్లను తప్పించుకునే క్రమంలో వాహనదారులు ఎదురు వాహనాలకు దగ్గరగా వెళ్లాల్సి వస్తూ ప్రమాద ముప్పు పెరుగుతోంది. ఇటీవలి వర్షాలకు పగుళ్లలోకి నీరు చేరి రోడ్డు పునాది బలహీనపడుతోంది. వీధి దీపాలు, హెచ్చరిక బోర్డులు లేకపోవడంతో రాత్రివేళల్లో ప్రయాణం మరింత ప్రమాదకరంగా మారింది. సైకిళ్లపై వెళ్లే చిన్నారుల చక్రాలు చీలికల్లో ఇరుక్కుపోయే ప్రమాదం ఉందని తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. నిర్మాణం జరిగిన కొద్దికాలానికే ఇంతటి పగుళ్లు రావడంతో నాణ్యత ప్రమాణాలపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. పలుమార్లు ఫిర్యాదు చేసినా గ్రామపంచాయతీ, ఇంజినీరింగ్ అధికారుల నుంచి స్పందన కరవైందని, తాత్కాలిక మరమ్మతులు కూడా చేపట్టలేదని గ్రామస్థులు మండిపడుతున్నారు. తక్షణ సాంకేతిక పరిశీలన చేపట్టాలని, పగుళ్లను తాత్కాలికంగా పూడ్చి ప్రమాదాన్ని నివారించాలని, అవసరమైతే రోడ్డును పూర్తిస్థాయిలో పునర్నిర్మించాలని, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని, నిర్మాణ నాణ్యతపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు జిల్లా యంత్రాంగాన్ని కోరుతున్నారు.

## భీమారంలో వ్యక్తి ఆత్మహత్య



మంచిర్యాల.: భీమారం మండలానికి చెందిన బండి రమేశ్ మనస్తాపంతో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. గతంలో జరిగిన ప్రమాదంలో ఎడమ కాలికి గాయమవగా, వైద్యం చేసినా నయం కాలేదు. ఇక కాలు బాగుపడదేమోనని కుంగిపోయిన ఆయన.. భీమారం శివారులోని తన చేను వద్దకు వెళ్లి శనివారం ఉరి వేసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాజేందర్ తెలిపారు.

# కొమరం భీం ఆసిఫాబాద్ మెడికల్ షాపులపై అధికారుల పర్యవేక్షణ కరువు

### 15 మండలాల్లోనే శూన్యం
### జోరుగా సాగుతున్న డ్రగ్స్ దందా




ఆసిఫాబాద్ : కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా 15 మండలంలోని కేంద్రంలోని మెడికల్ షాపుల నిర్వహణపై స్థానికుల్లో సందేహాలు వ్యక్తమవుతున్నాయి. లైసెన్స్ ఒకరి పేరుపై ఉన్నప్పటికీ, రోజువారీగా మందులు విక్రయించేది అర్హత లేని వ్యక్తులేనని స్థానికులు ఆరోపిస్తున్నారు. రిజిస్టర్డ్ ఫార్మాసిస్టు అందుబాటులో ఉండాల్సిన చోట ఇతరులు మందులు అందించడం వల్ల రోగులకు సరైన సలహాలు అందకపోవచ్చనే ఆందోళన నెలకొంది. వైద్యుల చీటీ లేకుండానే యాంటీబయాటిక్‌లు, స్టెరాయిడ్‌లు, నిద్రమాత్రలు, బలమైన నొప్పి నివారణ మందులు కొన్నిచోట్ల విక్రయిస్తున్నారనే ప్రచారం జరుగుతోంది. ఇది నిజమైతే ప్రజారోగ్యానికి తీవ్ర ముప్పు వాటిల్లే అవకాశం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు. యాంటీబయాటిక్‌లను ఇష్టానుసారంగా వాడటం వల్ల ఔషధ నిరోధకత పెరిగి, భవిష్యత్తులో సాధారణ ఇన్‌ఫెక్షన్లకే మందులు పనిచేయని పరిస్థితి తలెత్తే ప్రమాదం ఉందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. గడువు ముగిసిన మందుల నిల్వ, శీతలీకరణ అవసరమైన ఇంజెక్షన్లు-వ్యాక్సిన్ల నిర్వహణ, బిల్లుల జారీ, కొనుగోలు-అమ్మకాల రికార్డులు, ఫార్మాసిస్టు హాజరు వంటి అంశాలపై సమగ్ర తనిఖీలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.15 మండలాల్లో పాటు పరిసర గ్రామాల ప్రజలు కూడా ఇక్కడి మెడికల్ షాపులపైనే ఆధారపడుతుండటంతో, ఇక్కడి నిర్లక్ష్యం వందలాది కుటుంబాల ఆరోగ్యంపై ప్రభావం చూపే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చాలాకాలంగా డ్రగ్ కంట్రోల్ శాఖ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించినట్లు కనిపించడం లేదని పలువురు పేర్కొంటున్నారు. పర్యవేక్షణ లేకపోతే నిబంధనలు ఉల్లంఘించే వారికి అవకాశాలు పెరిగి, నిజాయితీగా వ్యాపారం చేసే మెడికల్ షాపుల యజమానులు నష్టపోయే ప్రమాదం ఉందని అంటున్నారు. జిల్లా డ్రగ్ ఇన్‌స్పెక్టర్, వైద్యారోగ్య శాఖ అధికారులు సంయుక్తంగా ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి మండలంలోని ప్రతి మెడికల్ షాపును తనిఖీ చేయాలని, నిబంధనలు ఉల్లంఘించినట్లు తేలితే కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# విద్యార్థుల నమోదు లక్ష్యసాధనలో మంచిర్యాల జిల్లా రాష్ట్రంలోనే ప్రథమ స్థానం

### ప్రభుత్వ పాఠశాలలపై ప్రజల విశ్వాసానికి ఇది నిదర్శనం
### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



మంచిర్యాల,: 10 శాతం అదనపు విద్యార్థుల నమోదు లక్ష్యసాధనలో మంచిర్యాల జిల్లా రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిచిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), జిల్లా విద్యాధికారి పి. చంద్రయ్య తో కలిసి యు - డైస్ ఆన్‌లైన్ పోర్టల్‌లో జూలై 25, 2026 నాటి విద్యార్థుల నమోదు నివేదికను విడుదల చేయడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం 2025-26 విద్యా సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలలలో నమోదైన విద్యార్థుల సంఖ్య కంటే 10 శాతం అదనపు విద్యార్థులను నమోదు చేయాలని లక్ష్యంగా నిర్దేశించిందని, గత విద్యా సంవత్సరంలో జిల్లాలో 43 వేల 72 మంది విద్యార్థులు ఉండగా, 2026-27 విద్యా సంవత్సరానికి 47 వేల 379 మంది విద్యార్థుల నమోదు లక్ష్యాన్ని నిర్దేశించడం జరిగిందని తెలిపారు. ప్రస్తుతం జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలలో 45 వేల 350 మంది విద్యార్థులు నమోదయ్యారని, గత సంవత్సరంతో పోలిస్తే ఇప్పటికే 2 వేల 278 మంది అదనంగా చేరారని, దీనితో 10 శాతం అదనపు నమోదు లక్ష్యంలో 95.72 శాతం సాధించి మంచిర్యాల జిల్లా రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలిచిందని తెలిపారు. రాజన్న సిరిసిల్ల జిల్లా 2వ స్థానంలో, జగిత్యాల జిల్లా 3వ స్థానంలో ఉన్నాయని తెలిపారు. జిల్లాలోని 275 ప్రభుత్వ పాఠశాలలు గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం 10 శాతం కంటే అధిక విద్యార్థుల నమోదును సాధించాయని తెలిపారు. మండలాల వారీగా మందమర్రి, జైపూర్ మండలాలు 100 శాతం లక్ష్యాన్ని చేరుకోగా, హాజీపూర్ 99.91 శాతం, నస్పూర్ 99.76 శాతం, భీమారం 98.24 శాతం, నెన్నెల్ 98 శాతం అత్యుత్తమ పురోగతి సాధించాయని తెలిపారు. మొత్తం 18 మండలాలలో 10 మండలాలు 96 నుంచి 100 శాతం వరకు లక్ష్యాన్ని చేరుకున్నాయని తెలిపాతెలిపారు. జూలై 23 నాటి యు - డైస్ గణాంకాల ప్రకారం 3 వేల 352 మంది విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలల నుంచి ప్రభుత్వ పాఠశాలలలో చేరడం ప్రభుత్వ విద్యపై ప్రజల విశ్వాసానికి నిదర్శనమని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలలో అత్యున్నత అర్హతలు కలిగిన ఉపాధ్యాయులతో పాటు ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్స్ (స్మార్ట్ టీవీలు), ఐ.సి.టి. కంప్యూటర్ ల్యాబ్‌లు, ల్యాప్‌టాప్‌లు, ట్యాబ్‌ల ద్వారా డిజిటల్ విద్యను అందిస్తున్నామని, ఈ విద్యా సంవత్సరంలో 82 పాఠశాలలలో కంప్యూటర్ బోధకులను నియమించడం జరిగిందని తెలిపారు. పాఠశాలలలో మౌలిక వసతులు బలోపేతం చేయడంతో పాటు 8 అకాడమిక్ పర్యవేక్షక బృందాలను ఏర్పాటు చేసి విద్యా ప్రమాణాలను నిరంతరం పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. బాలికలు కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలు, ఆదర్శ పాఠశాలలలో 6వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు రెసిడెన్షియల్ విద్యను అభ్యసించేందుకు అవకాశం కల్పిస్తున్నామని, అవసరమైన వసతి గృహ, ఇతర మౌలిక వసతులు అందుబాటులో ఉన్నాయని, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలలో చేర్పించాలని తెలిపారు. జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), జిల్లా విద్యాధికారి తెలిపిన వివరాల ప్రకారం ప్రతి ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు తమ పాఠశాలలో చదువు పూర్తి చేసిన విద్యార్థులను తదుపరి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలలో స్వయంగా చేర్పించేలా చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. 10వ తరగతి పూర్తి చేసిన బాలికలను కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలలో చేర్పించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టడం జరిగిందని వివరించారు. జిల్లా స్థాయిలో తరచూ జూమ్ సమీక్షలు నిర్వహించడం, మండల విద్యాధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేయడం, ప్రైవేట్ పాఠశాలల నుంచి ప్రభుత్వ పాఠశాలలకు మారే విద్యార్థుల బదిలీలను వేగంగా ఆమోదించడం, 8 అకాడమిక్ పర్యవేక్షణ బృందాల ద్వారా పాఠశాలల పనితీరును మెరుగుపరచడం వంటి చర్యల ఫలితంగానే జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల నమోదు గణనీయంగా పెరిగిందని తెలిపారు.

# పాలస్తీనాకు భారత ఆపన్నహస్తం

భారతదేశం తాజాగా పాలస్తీనా శరణార్థుల ఐక్యరాజ్య సమితి సహాయ, ప్రజాపనుల సంస్థ (యూఎన్‌ఆర్‌డబ్ల్యూఏ) ద్వారా పలు అభివృద్ధి ప్రాజెక్టులను ప్రకటించింది. గాజా తీవ్ర మానవతా సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న తరుణంలో ఈ నిర్ణయం తీసుకుంది. ఈ చర్య పశ్చిమాసియాలో పరస్పర విరుద్ధ శిబిరాల మధ్య సమతుల్యతను పాటించాలనే ఇండియా విస్తృత వ్యూహాన్ని ప్రతిబింబిస్తోంది. దీనికి మానవ సహజ కారుణ్యానికి మించిన ప్రాధాన్యం ఉంది. ఇజ్రాయెల్‌తో వ్యూహాత్మక సంబంధాలను బలోపేతం చేసుకుంటూనే అరబ్ దేశాలతో బలమైన భాగస్వామ్యాన్ని కొనసాగించడం, ఐరాస వంటి బహుళపక్ష సంస్థల ద్వారా పాలస్తీనాకు మద్దతును పునరుద్ఘాటించడం భారత వ్యూహంలో భాగం. ఇటీవల బ్రసెల్స్‌లో జరిగిన పాలస్తీనా దాతల బృందం రెండో సమావేశంలో భారత ప్రతినిధిగా పాల్గొన్న శ్రీప్రియ రంగనాథన్ పాలస్తీనా ప్రజలకు ఇండియా చిరకాల భాగస్వామి అని స్పష్టం చేశారు. అలాగే, ఇజ్రాయెల్, పాలస్తీనాలు రెండు స్వతంత్ర దేశాలుగా మనుగడ సాగించాలన్న ఐరాస తీర్మానాన్ని భారత్ సమర్థిస్తోందనీ, ఐరాసలో పాలస్తీనా సభ్యత్వానికి మద్దతు ఇస్తుందని ఆమె ఉద్ఘాటించారు. పాలస్తీనాలో భారత ప్రాజెక్టులు ఆరోగ్యం, విద్య, పునరావాసం, మహిళా సాధికారత, వృత్తి విద్యా శిక్షణపై దృష్టి పెడతాయని వివరించారు. యూఎన్‌ఆర్‌డబ్ల్యూఏ సలహా కమిషన్‌కు బెల్జియం త్వరలో కొత్త నేతగా బాధ్యతలు స్వీకరించనుంది. ఈ సందర్భంగా బ్రసెల్స్‌లో జరిగిన సమావేశంలో శ్రీప్రియ రంగనాథన్ పాల్గొని యూఎన్‌ఆర్‌డబ్ల్యూఏకి, పాలస్తీనాలో అభివృద్ధి కార్యక్రమాలకు భారత్ తరఫున మద్దతు తెలియజేశారు.

మూడు మూల స్తంభాలు

భద్రతా మండలిలో 2028-29 కాలానికి భారత్ తాత్కాలిక సభ్యత్వం కోసం న్యూయార్క్‌లో ప్రచారం ప్రారంభించిన విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ కూడా, పాలస్తీనా కోసం ఒక ప్రత్యేక ఆసుపత్రి, కృత్రిమ అవయవాలు అమర్చే కేంద్రం, వృత్తి విద్యా శిక్షణ సంస్థను ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. 'ఇది రెండు దేశాల సిద్ధాంతానికి మేము ఇస్తున్న మద్దతుకు అనుగుణమైనది' అని జైశంకర్ అన్నారు. పాలస్తీనాకు తోడ్పడటమంటే ఇజ్రాయెల్‌కు దూరం జరిగినట్లు కాదు. ఇజ్రాయెల్‌తో వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని కొనసాగిస్తూనే- పాలస్తీనా అభివృద్ధికి సహాయం అందించడం, రెండు దేశాల సమస్య పరిష్కారానికి సాయపడటం భారతదేశ ఉద్దేశం. ఇజ్రాయెల్ స్థాపనకు ముందు నుంచే పాలస్తీనా స్వయం నిర్ణయాధికారానికి భారత్ మద్దతు ఇస్తూ వస్తోంది. 1990ల నుంచి ఇజ్రాయెల్‌తో రక్షణ, వ్యవసాయం, సైబర్ భద్రత, సాంకేతిక రంగాలలో సహకారం గణనీయంగా వృద్ధి చెందినా, పాలస్తీనా పట్ల తన నిబద్ధతను భారత్ ఎప్పుడూ వీడలేదు. బ్రసెల్స్‌లో శ్రీప్రియ చేసిన ప్రకటన- చర్చల ద్వారా రెండు దేశాల సిద్ధాంతాన్ని ఆచరణలోకి తీసుకురావడం, ఐరాసలో పాలస్తీనా సభ్యత్వానికి మద్దతు పలకడం, నిరంతర అభివృద్ధి-మానవతా సాయం అనే మూడు మూలస్తంభాలతో కూడిన భారత్ విధానాన్ని పునరుద్ఘాటించింది. ఇరాన్‌పై అమెరికా-ఇజ్రాయెల్ దాడులు పశ్చిమాసియా వాతావరణాన్ని మార్చివేశాయి. దీని రాజకీయ పరిణామాలు ఇజ్రాయెల్‌ను బలోపేతం చేశాయి. అదే సమయంలో సుదీర్ఘ ప్రాంతీయ సంఘర్షణల వల్ల కలిగే తీవ్ర కష్టనష్టాల గురించి వర్ధమాన దేశాల్లో ఆందోళనలు తీవ్రమయ్యాయి. ఈ నేపథ్యంలో యూఎన్‌ఆర్‌డబ్ల్యూఏ ద్వారా పాలస్తీనాకు భారత్ సహాయం అందించడం ముఖ్యమైన దౌత్య సందేశాలను పంపుతోంది. గత దశాబ్ద కాలంలో ఇజ్రాయెల్‌తో ఇండియా రక్షణ, వ్యూహాత్మక సహకారం విస్తరించింది. అయినప్పటికీ పశ్చిమాసియా సంఘర్షణల సమయంలో పాలస్తీనియన్లకు అదనపు సహాయాన్ని ప్రకటించడం ద్వారా... ఇజ్రాయెల్‌తో స్నేహ సంబంధాలు ఉన్నంత మాత్రాన పాలస్తీనా ప్రజల సమస్యలను, ఆందోళనలను తాను విస్మరించడం లేదని ఇండియా చాటుకుంది. నిజానికి యూఎన్‌ఆర్‌డబ్ల్యూఏ రాజకీయంగా అత్యంత వివాదాస్పదమైన ఐరాస సంస్థల్లో ఒకటిగా పేరొందింది. ఈ సంస్థ సిబ్బందిలో కొందరికి హమాస్‌తో సంబంధాలు ఉన్నాయని ఆరోపించిన ఇజ్రాయెల్, దీని కార్యకలాపాలను అడ్డుకోవాలనీ ప్రయత్నించింది. ఇజ్రాయెల్ ఆరోపణలపై విచారణలు జరిపిన సమయంలో అనేక పాశ్చాత్య దేశాలు పాలస్తీనా అభివృద్ధి నిధులను తాత్కాలికంగా నిలిపివేశాయి, ఆపై సమీక్షలు, అదనపు పర్యవేక్షణ చర్యల అనంతరం చాలా దేశాలు సహకారాన్ని పునరుద్ధరించాయి.

### తొలి ఏకాదశి సందర్భంగా చెన్నూరులో
# భక్తిశ్రద్ధలతో పాదయాత్ర
### స్వామివారి పాదుకలతో మంగళ వాయిద్యాల నడుమ పాదయాత్ర
### భక్తుల నామస్మరణతో మార్మోగిన ఆలయ పరిసరాలు



మంచిర్యాల.: తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని చెన్నూరులో భక్తులు భక్తిశ్రద్ధలతో పాదయాత్ర నిర్వహించారు. స్థానిక అంబ అగస్తేశ్వరాలయం నుంచి శ్రీ రుక్మాయి విఠలేశ్వర స్వామి దేవాలయం వరకు స్వామివారి పాదుకలను మోస్తూ మంగళ వాయిద్యాల నడుమ పాదయాత్ర కొనసాగింది. స్వామివారి నామస్మరణ చేస్తూ భక్తులు పాదయాత్రగా శ్రీ రుక్మాయి విఠలేశ్వర స్వామి ఆలయానికి చేరుకున్నారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు తీర్థప్రసాదాలను వితరణ చేశారు. తొలి ఏకాదశి పర్వదినాన నిర్వహించిన ఈ పాదయాత్రతో చెన్నూరులో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. మంగళ వాయిద్యాలు, స్వామివారి నామస్మరణలతో ఆలయ పరిసరాలు భక్తిమయంగా మారాయి. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త రాంభట్ల వెంకట నాఘ రాఘు శర్మ, దుర్గా శంకర్ సోముని, జాడి తిరుపతి, కొమ్మెర నవీన్, సుసర్ల సురేష్, హరి వర్ధన్, రెడ్డి మహేష్, నూక శంకర్, విశ్వహిందూ పరిషత్ లక్ష్మణ్ రావు, గన్ను పాండురంగా, వీరబ్రహ్మం, సంతోష్ సోముని, కొల్లూరి శంకర్, మధుకర్, మూర్ల మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు. భక్తి మార్గంలో అడుగులు వేస్తూ, స్వామివారి పాదుకలను మోస్తూ నిర్వహించిన ఈ పాదయాత్ర భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతిని కలిగించింది. "గోవిందా... గోవిందా..." నామస్మరణతో శ్రీ రుక్మాయి విఠలేశ్వర స్వామివారి కృపాకటాక్షాలు అందరిపై ఉండాలని భక్తులు ఆకాంక్షించారు.



## రామాలయంలో తొలి ఏకాదశి పూజలు



మంచిర్యాల. : భీమారం మండల కేంద్రంలోని శ్రీ కోదండ రామాలయంలో తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని భక్తులు ఉదయం నుంచే స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ పూజారి ప్రవీణ్ ఆచార్యులు మాట్లాడుతూ.. ఆషాఢ మాసంలో వచ్చే తొలి ఏకాదశిని మొదటి పండుగగా జరుపుకుంటారని తెలిపారు. సకల పాపాలను హరించి, అనంత పుణ్యఫలాలను ఇచ్చే ఈ పవిత్ర రోజున శ్రీ మహావిష్ణువు అనుగ్రహం అందరిపై ఉండాలని ఆయన ఆకాంక్షించారు.

### మందమర్రి డివైడర్‌ను ఢీకొన్న బైక్..
## ముగ్గురు యువకులకు గాయాలు





మందమర్రి,: మందమర్రి పోలీస్‌స్టేషన్ పరిధిలో రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. బొక్కలగుట్ట నుంచి మందమర్రి వైపు హీరో ఎక్స్‌ట్రీమ్ 160 సీసీ బైక్‌పై ముగ్గురు యువకులు వస్తుండగా, మేడారం నయారా పెట్రోల్ బంక్ ఎదురుగా బైక్ అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొట్టినట్లు మందమర్రి ఎస్ఐ తెలిపారు. ఈ ప్రమాదంలో బైక్‌పై ప్రయాణిస్తున్న ముగ్గురూ రోడ్డుపై పడిపోగా గాయాలయ్యాయి. ప్రమాదానికి సంబంధించి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సూర వంశీ (20), తండ్రి విష్ణు, మిరియాల రాజ్‌కుమార్ (18), తండ్రి రవి, రామంచ సందీప్ (17), తండ్రి సాయిబాబాగా గుర్తించారు. ప్రమాద సమయంలో మద్యం సేవించి వాహనం నడిపినట్లు సమాచారం. గాయపడిన వారిలో ఇద్దరి పరిస్థితి కొంత విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

### కాంగ్రెస్ మండల అధ్యక్ష నియామకాలపై
## దుర్గం జీవన్ అసంతృప్తి



ఆసిఫాబాద్ : ఆసిఫాబాద్ నియోజకవర్గంలో ప్రకటించిన మండల కాంగ్రెస్ అధ్యక్షుల నియామకాల్లో ఎస్సీ వర్గానికి తగిన ప్రాతినిధ్యం కల్పించలేదని వాంకిడి మండలం కనర్‌గాం ఉపసర్పంచ్, మాజీ యువజన కాంగ్రెస్ నాయకుడు దుర్గం జీవన్ ఆరోపించారు. వాంకిడిలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, ఎనిమిది మండలాల్లో ఒక్క ఎస్సీ నాయకుడికి కూడా అధ్యక్ష పదవి ఇవ్వలేదని అన్నారు. నియామకాలను పునఃసమీక్షించి ఎస్సీ వర్గానికి సామాజిక న్యాయం చేయాలని రాష్ట్ర కాంగ్రెస్ నాయకత్వాన్ని కోరారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా అన్ని వర్గాలకు సముచిత ప్రాతినిధ్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

## ప్రతిభ చూపిన విద్యార్థి కి ఎస్ ఆర్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ప్రశంస

### సందీప్ కు 5 వేలు అందించిన నీరుగంటి చంద్రశేఖర్



సోమందేపల్లి : మొన్న జరిగిన రాష్ట్ర స్థాయి పారా ఒలంపిక్స్ పోటీల్లో సోమందేపల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థి సందీప్ గోల్డ్ మెడల్ సాధించాడు, ఈ సందర్భంగా నిన్నటి రోజు సోమందేపల్లి లోని ప్రభుత్వ పాఠశాల లో జరిగిన మెగా పేరెంట్స్ మీటింగ్ 4.ఓ లో సంపత్ ని అభినందనలు తెలిపారు రాష్ట్ర ఉప్పర సగర కార్పొరేషన్ చైర్మన్ వెంకటరమణ, నాయకులు నీరుగంటి చంద్రశేఖర్, క్రీడాల్లో రాణించి, గ్రామానికి పాఠశాల కి మంచి పేరు తెచ్చినందుకు ఎస్ ఆర్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మంత్రి సవితమ్మ పంపిన 5 వేల రూపాయలు సందీప్ కి అందించి, అభినందనలు తెలిపారు, ఈ కార్యక్రమం లో పాఠశాల హెచ్ఎం రామాంజినేయులు, పాఠశాల సిబ్బంది, కూటమి నేతలు పాల్గొన్నారు....

# అధికారులకు సన్మానం

### స్వామి వారి ముందు ప్రత్యేక పూజ, ఆశీర్వాదాం





సోమందేపల్లి : భక్తి శ్రద్ధ లతో తొలి ఏకాదశి పండుగ ప్రతి దేవాలయం లో జరుగుతోంది, ఇందులో భాగంగా సోమందేపల్లి మండలం కదిరేపల్లి లో శనివారం స్వామిని దర్శించుకున్నారు తహసీల్దార్ మారుతి, ఎంపీడీఓ వెంకటలక్ష్మి, యస్ ఐ సుధాకర్, సర్వేయర్ వినోద్ కుమార్ రెడ్డి, ఈ సందర్భంగా గ్రామ పెద్దలు రామకృష్ణ, శరత్ చంద్ర, సంజీవరెడ్డి వీరికి స్వామి ముందు ప్రత్యేక పూజలు చేయించి, అధికారులకు శాలువా కప్పి, పూల మాలలు వేసి గౌరవం గా సన్మానం చేసారు....

## రంగనాథుని సేవలో తహసీల్దార్ మారుతి

### సన్మానం చేసిన గ్రామ పెద్దలు





సోమందేపల్లి :శనివారం తొలి ఏకాదశి పండుగ కన్నుల పండుగగా జరుగుతోంది, ఇందులో భాగంగా సోమందేపల్లి తహసీల్దార్ మారుతి తుంగోడు లోని కొండ పై వెలసిన రంగనాథ స్వామి ని దర్శనం చేసుకున్నారు, ఈ సందర్భంగా పంచాయతీ నాయకులు రామిరెడ్డి,బోర్ వెల్ అనిల్ కుమార్ యాదవ్, గ్రామ పెద్దలు తహసీల్దార్ మారుతీ ని శాలువా తో సన్మానం చేసి, పూల మాలలు వేసి, స్వామి వారి ప్రసాదం అందించారు...

## పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత - కలెక్టర్ శ్యామ్ ప్రసాద్



పుట్టపర్తి : పర్యావరణ పరిరక్షణతో పాటు పచ్చదనాన్ని పెంపొందించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ అన్నారు. శనివారం పుట్టపర్తి మండలం వెంకటగారిపల్లి గ్రామంలో నిర్వహించిన భారీ మొక్కలు నాటే కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని అధికారులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాలు, పట్టణాల్లో పచ్చదనం పెంపొందించేందుకు ప్రణాళికాబద్ధంగా మొక్కలు నాటే కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టాలని సూచించారు. నాటిన ప్రతి మొక్కను సంరక్షించే బాధ్యతను స్థానిక ప్రజలు, అధికారులు తీసుకోవాలని, మొక్కలకు నిరంతరం నీరు అందిస్తూ వాటి పరిరక్షణకు ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. పర్యావరణ సమతుల్యతను కాపాడటంలో ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకమని పేర్కొన్న కలెక్టర్, ప్రతి ఒక్కరూ తమ ఇళ్ల ప్రాంగణంలో కనీసం రెండు మొక్కలైనా నాటాలని కోరారు. పెరుగుతున్న కాలుష్యాన్ని నివారించి భావితరాలకు స్వచ్ఛమైన గాలి, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించేందుకు వృక్ష సంపదను పెంపొందించడం ఎంతో అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో డీడబ్ల్యూఎంఏ పీడీ విజయ ప్రసాద్, పుట్టపర్తి తహసీల్దార్ సంహిత, ఏపీడీ, ఏపీఓ, హెచ్ఓ, డిప్యూటీ ఎంపీడీఓ, వీబీజీఆర్ఏఎంజీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## టిడిపి జిల్లా కార్యాలయంలో నారా రోహిత్ జన్మదినం



పుట్టపర్తి : శ్రీ సత్య సాయి జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం ప్రముఖ సినీ నటుడు నారా రోహిత్ జన్మదిన వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. మీ సందర్భంగా కార్యాలయంలో కేకు కోసి పంచిపెట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ చిత్ర సీమలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు పొందిన యువ హీరోగా చాలా మంది యువ దర్శకులను వెండితెరపై పరిచయం చేశారు. అంతేకాకుండా సామాజిక సేవలు అనేక కార్యక్రమాలు పాల్గొంటున్నారని మరిన్ని చిత్రాలలో నటించి ప్రేక్షకులను అభిమానులను అలరింప చేస్తారని వారు తెలిపారు. వారి జన్మదిన సందర్భంగా నాయకులు కార్యకర్తలు ఆయనకి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు శ్రీకాళహస్తి దేవస్థానం పాలకమండలి సభ్యులు చిన్నపొల్ల లక్ష్మి నారాయణ, పుట్టపర్తి తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు బోయ రామాంజనేయులు, శ్రీ సత్య సాయి జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయ కార్యదర్శి అంబులెన్స్ రమేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ బెస్ట్ చలపతి, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు ఆవుల సుబ్రహ్మణ్యం, పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ నాయకులు గణేష్ చౌదరి, శ్రీనివాస్ రెడ్డి, వైవి మురళి చౌదరి, మహేష్, నాయకులు పవన్ కళ్యాణ్, హాస్పిటల్ బాబు, తదితరులు పాల్గొని నారా రోహిత్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

### ప్రజా, విద్యార్థి పోరాటాల దాడికి తలవంచిన కేంద్రంలోని మోదీ సర్కార్...

## డి. రాజా సాహెబ్ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు



పత్తికొండ :నీట్ పరీక్షల పేపర్ లీకేజీతో లక్షలాది మంది నిరుపేద, మధ్యతరగతి విద్యార్థుల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టిన బీజేపీ ప్రభుత్వ నిర్లక్ష్యానికి వ్యతిరేకంగా సాగిన పోరాటం నెగ్గింది. విద్యార్థి, యువజన సంఘాలు చేపట్టిన ఉక్కుపిడికిలి లాంటి ఉద్యమాల తాకిడికి తలొగ్గి, బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయక తప్పలేదు. ఎంతటి నియంత ప్రభుత్వాలైనా... ప్రజాపోరాటాల ముందర మోకరిల్లక తప్పదని మరోసారి నిరూపితమైంది. లక్షలాది విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడితే ఊరుకునేది లేదు. విద్యారంగాన్ని కార్పొరేట్ శక్తులకు కుదవపెట్టే కుట్రలను తిప్పికొడతాం. భవిష్యత్తులో కూడా విద్యార్థి, నిరుద్యోగ సమస్యలపై సిపిఐ పోరాటం ఆగదు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం పాఠాలు నేర్చుకుని, దేశంలో విద్యా వ్యవస్థను ప్రక్షాళన చేయాలి, పరీక్షల నిర్వహణలో పారదర్శకతను కాపాడాలి.

# ఆగస్టు 15 వరకు రోళ్లవాగు ప్రాజెక్టు షెట్టర్ల ఏర్పాటు..

**ఆరు నెలల్లో అక్కపల్లి లిఫ్ట్ పనులు పూర్తి..**

**నక్కల పేట వద్ద మరో కొత్త లిఫ్ట్ ఇరిగేషన్..**

**ధర్మపురి నియోజకవర్గ ఇరిగేషన్**

**సమీక్షలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి..**



ధర్మపురి/ హైదరాబాద్. : ఆగస్టు 15వ తేదీ లోపు రోళ్ల వాగు ప్రాజెక్టు షెల్టర్లు ఏర్పాటుచేసి రోళ్ళవాగు ప్రాజెక్టు లో నీటి నిలువ చేయాలని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ధర్మపురి నియోజకవర్గంలోని ఇరిగేషన్ ప్రాజెక్టుల పై శనివారం హైదరాబాదులో నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ధర్మపురి నియోజకవర్గంలోని నీటిపారుదల శాఖ ప్రాజెక్టులపై సుదీర్ఘంగా ఇరువురు మంత్రులు అధికారులతో చర్చించి పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలంలో నిర్మిస్తున్న రోళ్ళవాగు ప్రాజెక్టు కు షెల్టర్లు బిగించి ఆగస్టు 15వ తేదీ వరకు 0.25 టీఎంసీల నీటిని నిలువ చేయాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. రోళ్ళవాగు ప్రాజెక్టు కాలువల పూడికతీత పనులకు అంచనాల తయారు చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ధర్మపురి మండలంలోని అక్కపల్లి లిఫ్ట్ పనులు ఆరు నెలల లోపు పూర్తి చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. 2027 జనవరి చివరి కల్లా అక్కపల్లి ఎత్తిపోతల పథకం నుండి రైతులకు నీటిని అందించే విధంగా పనులు వేగవంతం చేయాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఈ సందర్భంగా అధికారులను ఆదేశించారు. వెల్గటూర్ మండలంలోని జంగల్ నాల ప్రాజెక్టు అభివృద్ధి పనులు, గొల్లపల్లి మండలంలో యశ్వంత్ రావు పేట, రంగధాముని పల్లి చెరువు ఊడిక తీత పనులకు అంచనాలు తయారు చేయాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ధర్మపురి మండలంలోని నక్కల పేట గ్రామంలో నూతన లిఫ్ట్ ఇరిగేషన్ ఏర్పాటు చేసి సాగునీటిని అందించాలని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రతిపాదించారు. ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశించారు. ధర్మపురి మండలంలో నూతన లిఫ్ట్ ఇరిగేషన్ ప్రతిపాదించడంతో ధర్మపురి

**మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.**

ప్రజా ప్రభుత్వంలో ధర్మపురి నియోజకవర్గంలో ని రైతులకు కావాల్సిన సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేస్తామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి ఈ సందర్భంగా తెలిపారు. నియోజకవర్గంలోని ప్రతి ఎకరాకు సాగునీరు అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని మంత్రి తెలిపారు. గత ప్రభుత్వ కాలంతో కమిషన్ల కొరకు మాత్రమే ప్రాజెక్టుల పనులు చేశారని తాము మాత్రం రైతులకు సాగునీరు అందించాలని లక్ష్యంతో ముందుకు సాగుతూ పనులు పూర్తి చేయడానికి ముందుకు సాగుతుందని మంత్రి అడ్లూరి తెలిపారు.

# శాస్త్రీయ శిక్షణతో అంతర్జాతీయ స్థాయి క్రీడా విజయాలు సాధించవచ్చు



పుట్టపర్తి : ఆధునిక క్రీడల్లో సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించి శాస్త్రీయ శిక్షణ అందించడం ద్వారా అంతర్జాతీయ స్థాయిలో విజయాలు సాధించవచ్చని ఆస్ట్రియాలోని యూనివర్సిటీ ఆఫ్ అప్లైడ్ సైన్సెస్ వీనర్ న్యూస్టాడ్‌కు చెందిన ప్రముఖ పరిశోధకుడు డా. డొమినిక్ హోల్బ్లింగ్ తెలిపారు. పుట్టపర్తిలోని సంస్కృతి గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్‌లో 'స్పోర్ట్స్ టెక్నాలజీ: సెన్సర్స్ టు స్మార్ట్ సిస్టమ్స్' అనే అంశంపై శనివారం ఒకరోజు జాతీయ స్థాయి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్‌గా హాజరైన డా. డొమినిక్ హోల్బ్లింగ్ విద్యార్థులు, అధ్యాపకులకు క్రీడా సాంకేతిక రంగంలో చోటుచేసుకుంటున్న ఆధునిక పరిణామాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధునిక క్రీడల్లో సెన్సార్ టెక్నాలజీ, కృత్రిమ మేధస్సు, బయోమెకానిక్స్, డేటా అనలిటిక్స్, స్మార్ట్ సిస్టమ్స్ కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. అథ్లెట్ల శారీరక కదలికలు, పనితీరు, ఫిట్‌నెస్ స్థాయిని అత్యాధునిక సెన్సార్ల ద్వారా విశ్లేషించి శాస్త్రీయ శిక్షణ అందించడం ద్వారా అంతర్జాతీయ స్థాయి విజయాలు సాధించవచ్చని వివరించారు. వర్క్‌షాప్‌లో వేరబుల్ సెన్సార్లు, స్పోర్ట్స్ అనలిటిక్స్, రియల్‌టైమ్ పనితీరు విశ్లేషణ, గాయాల నివారణ, డిజిటల్ కోచింగ్, స్మార్ట్ ట్రైనింగ్ సిస్టమ్స్ తదితర అంశాలను ప్రత్యక్ష ప్రదర్శనలతో వివరించారు. విద్యార్థులు ఆసక్తిగా పాల్గొని పలు సందేహాలను నివృత్తి చేసుకున్నారు. సంస్థ యాజమాన్యం మాట్లాడుతూ విద్యార్థులకు ప్రపంచస్థాయి సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించడమే లక్ష్యంగా అంతర్జాతీయ విశ్వవిద్యాలయాలు, పరిశోధనా సంస్థలతో కలిసి ఇటువంటి కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తున్నామని తెలిపారు. క్రీడా రంగంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించి అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులను తీర్చిదిద్దేందుకు సంస్కృతి గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్ కట్టుబడి ఉందని పేర్కొన్నారు. కార్యక్రమంలో సంస్థ ప్రిన్సిపాల్, డీన్లు, విభాగాధిపతులు, అధ్యాపకులు, వివిధ విభాగాలకు చెందిన విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వర్క్‌షాప్ ముగింపులో డా. డొమినిక్ హోల్బ్లింగ్‌ను సంస్థ తరఫున ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో క్రీడా సాంకేతికతపై ఆసక్తిని పెంపొందించడంతో పాటు పరిశోధన, ఆవిష్కరణల దిశగా కొత్త అవకాశాలను పరిచయం చేసిందని పాల్గొన్న వారు తెలిపారు.

# చెన్నూర్ ఏరియా ఆసుపత్రిలో పందులు, వీధి కుక్కల స్వైర విహారం:


**ఇన్ఫెక్షన్ల భయంలో రోగులు!**

చెన్నూర్, : మంచిర్యాల జిల్లా చెన్నూర్ ఏరియా ఆసుపత్రిలో పారిశుధ్య నిర్వహణ పూర్తిగా మూలనపడింది. ఆసుపత్రి ప్రాంగణంలో పందులు,వీధి కుక్కలు స్వైర విహారం చేస్తుండటంతో చికిత్స కోసం వచ్చే రోగులు, వారి సంబంధీకులు తీవ్ర అసౌకర్యానికి, భయాందోళనలకు గురవుతున్నారు.

**వార్డుల దాకా పందులు.రాత్రి వేళల్లో కుక్కల భయం**

ఆసుపత్రి ప్రధాన ఆవరణలోనే కాకుండా రోగులు ఉండే వార్డుల ముఖద్వారాల వరకు పందులు యథేచ్ఛగా సంచరిస్తున్నాయి. దీనికి తోడు వీధి కుక్కల గుంపులు ఆసుపత్రి కాంపౌండ్ ప్రాంగణంలోనే తిష్ట వేస్తున్నాయి. రాత్రి వేళల్లో ఆసుపత్రి కారిడార్లు,ఆవరణలో పడుకునే రోగుల సహాయకులపై కుక్కలు దాడి చేసే పరిస్థితి నెలకొంది. చిన్న పిల్లలు, వృద్ధులు ఆసుపత్రి ఆవరణలోకి అడుగుపెట్టాలంటేనే భయపడాల్సి వస్తోంది.

**పారిశుధ్య లోపం కొత్త రోగాల ముప్పు**




వైద్యం పొంది కోలుకోవాల్సిన ఆసుపత్రి వాతావరణం,ఈ వీధి జంతువుల వల్ల అత్యంత అపరిశుభ్రంగా మారుతోందని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జంతువుల వ్యర్థాల వల్ల తీవ్ర దుర్గంధం వెదజల్లడమే కాకుండా, కొత్త ఇన్ఫెక్షన్లు వ్యాపించే ప్రమాదం ఉందని రోగుల బంధువులు ఆందోళన చెందుతున్నారు. అధికారుల పర్యవేక్షణ లోపం పై ప్రజాగ్రహం ఆసుపత్రి ముఖద్వారం వద్ద సరైన కాపలా (సెక్యూరిటీ) లేకపోవడం, కాంపౌండ్ వాల్ గేట్లు మూసివేయకపోవడమే ఈ పరిస్థితికి కారణమని స్థానికులు మండిపడుతున్నారు. ఆసుపత్రి యాజమాన్యం, మున్సిపల్ అధికారులు పరస్పరం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ప్రజా ఆరోగ్యాన్ని గాలికి వదిలేశారని విమర్శిస్తున్నారు.

**వెంటనే చర్యలు తీసుకోవాలి:**

తక్షణమే సంబంధిత అధికారులు స్పందించి ఆసుపత్రి ప్రాంగణంలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి పందులు,వీధి కుక్కలను నివారించాలని, ఆసుపత్రి పరిసరాల్లో బ్లీచింగ్ చల్లి పారిశుధ్యాన్ని మెరుగుపరచాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరిస్తున్నారు.

# 1/70 చట్టం వర్సెస్ అక్రమ నిర్మాణాలు:


**అనుమతులు ఇవ్వలేదంటే సరిపోదు.. చట్టాన్ని కాపాడాల్సిన బాధ్యత మీది కాదా?**

**'మాకేం సంబంధం లేదు" అని చేతులు దులుపుకుంటున్న మున్సిపల్, రెవెన్యూ యంత్రాంగం!**

**అధికారుల తీరుపై ఎస్టీ ట్రైబల్ వెల్ఫేర్ కమిషనర్‌ను ఆశ్రయించేందుకు సిద్ధమైన,గిరిజన సంఘాలు!**

**ఉట్నూర్ ట్రైబల్ కోర్టు రిపోర్టులు, ఆర్టీఐల సాక్షిగా ఏజెన్సీలో సాగుతున్న 'అక్రమ' దందాపై ప్రజా ఆగ్రహం**

**గిరిజనేతరులకు స్పష్టమైన హెచ్చరిక: ఎన్ని కోట్లు కుమ్మరించినా ఆ కట్టడాలు చట్టరీత్యా 'అక్రమమే'!**




మంచిర్యాల : ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజనుల భూములు, హక్కులను పరిరక్షించడానికి రాజ్యాంగబద్ధంగా తీసుకొచ్చిన ల్యాండ్ ట్రాన్స్‌ఫర్ రెగ్యులేషన్ (1/70) చట్టం అమల్లో తీవ్ర నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది."మేము ఎలాంటి అనుమతులూ ఇవ్వలేదు" అని కోర్టులకు, ఆర్టీఐ దరఖాస్తులకో రాతపూర్వకంగా జవాబిచ్చి చేతులు దులుపుకుంటే బాధ్యత తీరిపోతుందా? చట్టాన్ని కాపాడాల్సిన అధికారిక యంత్రాంగమే దాని ఉల్లంఘనలను చూసీచూడనట్లు వ్యవహరించడం వెనుక ఉన్న అసలు మతలబు ఏమిటని ఏజెన్సీ ప్రజలు, గిరిజన సంఘాలు నిలదీస్తున్నాయి.

**"అనుమతులు ఇవ్వలేదు" అంటే సరిపోదు.. చర్యలేవి?**

తాజాగా ఉట్నూర్ ట్రైబల్ కోర్టుకు సమర్పించిన నివేదికల్లోగానీ, ప్రజాసంఘాలు అడిగిన ఆర్టీఐ దరఖాస్తుల్లోగానీ అధికారులు ఒకటే మాట చెప్తున్నారు. "సదరు నిర్మాణాలు అగ్రికల్చర్ భూములు కమర్షియల్‌గా మారాయి, వాటికి మేము ఎలాంటి అనుమతులు ఇవ్వలేదు." ఈ జవాబుపై స్థానిక ప్రజలు,గిరిజన హక్కుల పోరాట సంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. చట్టాన్ని కాపాడాల్సిన బాధ్యత మీ పరిధిలోనే ఉన్నప్పుడు, అనుమతులు లేవని తెలిసీ ఆ నిర్మాణాలను ఎందుకు అడ్డుకోవడం లేదు? మీ పరిధిలో చట్ట ఉల్లంఘన జరుగుతుంటే చూస్తూ ఊరుకోవడం అంటే పరోక్షంగా ఆ అక్రమాలకు సహకరించడమే కాదా? అనుమతి లేదని రికార్డుల్లో రాసి, క్షేత్రస్థాయిలో మూడంతస్తుల మేడలు లేస్తుంటే నిమ్మకు నీరెత్తినట్లు ఎందుకు కూర్చుంటున్నారు?

**చేతులు దులుపుకునే ధోరణి లంచాల 'మాయాజాలం'**

ఏజెన్సీ చట్టాల ప్రకారం అక్రమ నిర్మాణం జరుగుతున్నట్లు తెలిస్తే తక్షణమే నోటీసులు జారీ చేయడం, స్టేటస్ కో అమలు చేయడం, లేదా కూల్చివేతలు చేపట్టడం రెవెన్యూ మరియు మున్సిపల్ అధికారుల ప్రాథమిక బాధ్యత.కానీ అధికారులు చట్టపరమైన చర్యలు తీసుకోకుండా కేవలం మేము"అనుమతి ఇవ్వలేదు" అని సమాధానం చెప్పి తప్పుకోవడానికి ప్రధాన కారణం రియల్టర్లు,బడా బాబుల నుంచి అందుతున్న భారీ మామూళ్లేననే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. రియల్టర్లు చెప్పేదే వేదం అన్నట్లుగా అధికారులు వ్యవహరిస్తూ 1/70 చట్టాన్ని పూర్తిగా తుంగలో తొక్కుతున్నారు.

**కోర్టు కేసులున్నా ఆగని 'దందా' ఆవేదనలో ఆదివాసీలు**

ఒకే భూమిపై మూడు నుండి నాలుగు కోర్టు కేసులు నడుస్తున్నా, గిరిజనులు తమ భూముల రక్షణ కోసం అధికారుల చుట్టూ తిరుగుతున్నా ఫలితం ఉండటం లేదు.కోర్టు కేసులున్నాయని తెలిసినా, ఆక్రమణదారులు విచ్చలవిడిగా కడుతున్న కట్టడాలను నిలిపివేసే ధైర్యం అధికారులు చేయడం లేదు. నిర్మాణాలు పూర్తయిన తర్వాత మున్సిపల్ అధికారులు పన్నుల పేరుతో డోర్ నంబర్లు కేటాయించడం, విద్యుత్ శాఖ కనెక్షన్లు ఇవ్వడం ద్వారా అక్రమ నిర్మాణాలకు పరోక్షంగా సహకరిస్తున్నారు. చట్టం తమ వైపే ఉన్నా,అధికారుల నిర్లక్ష్యం వల్ల తమ భూములు పరాయిపాలవుతున్నాయని ఆదివాసీలు కన్నీరుమున్నీరవుతున్నారు.

**గిరిజనేతరులకు హెచ్చరిక: ఉన్నత న్యాయస్థానాల్లోనూ దక్కని ఊరట!**

ఏజెన్సీ ప్రాంతాల్లో నిర్మాణాలు చేపడుతున్న గిరిజనేతరులు ఒక్క విషయాన్ని స్పష్టంగా గుర్తుంచుకోవాలి మీరు ఎన్ని లక్షలు లేదా కోట్లు వెచ్చించి భవనాలు నిర్మించినా, స్థానిక అధికారులను లేదా వ్యవస్థలను ఎంతగా మేనేజ్ చేసినా.1/70 చట్ట పరిధిలో గిరిజనేతరుడు చేపట్టిన ప్రతీ నిర్మాణం చట్టరీత్యా 'అక్రమము' మాత్రమే! గత చరిత్రను పరిశీలిస్తే, 1/70 చట్టం ఉల్లంఘనల విషయంలో హైకోర్టు గానీ,అత్యున్నత సుప్రీంకోర్టు గానీ గిరిజనేతరులకు అనుకూలంగా తీర్పులు ఇచ్చిన లేదా న్యాయం జరిగిన ఉదాహరణలు ఎక్కడా లేవు. రాజ్యాంగబద్ధంగా గిరిజనులకు లభించిన హక్కులను న్యాయస్థానాలు ఎల్లప్పుడూ సమర్థిస్తూనే వచ్చాయి. తాత్కాలికంగా అధికారులను మచ్చిక చేసుకుని కట్టడాలు లేపినా, రేపటి రోజున న్యాయస్థానాల ఆదేశాలతో ఆ భవనాలు నేలమట్టం కావడం ఖాయం. గిరిజనేతరులు ఈ కఠిన వాస్తవాన్ని దృష్టిలో ఉంచుకోకపోతే భారీగా నష్టపోవాల్సి వస్తుంది.

**బాధ్యతారాహిత్య అధికారులపై పోరాటం: ఎస్టీ ట్రైబల్ వెల్ఫేర్ కమిషనర్‌ను ఆశ్రయించనున్న సంఘాల**

వన్ బై సెవెంటీ చట్టం ప్రకారం క్షేత్రస్థాయిలో అక్రమ నిర్మాణాలను అడ్డుకోవాల్సిన అధికారులు, తమ బాధ్యతను విస్మరించి కేవలం "పర్మిషన్లు ఇవ్వలేదు" అని సమాధానాలు చెప్తూ చేతులు దులుపుకోవడంపై వివిధ గిరిజన, కుల సంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. చట్టాన్ని కాపాడటంలో ఘోరంగా విఫలమై, అక్రమార్కులకు పరోక్షంగా సహకరిస్తున్న స్థానిక అధికారులపై కఠినమైన శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ "ఎస్టీ ట్రైబల్ వెల్ఫేర్ కమిషనర్" ను కలిసి ఫిర్యాదు చేయనున్నట్లు, గిరిజన సంఘాల నాయకులు స్పష్టం చేశారు.

**సమగ్ర విచారణకు డిమాండ్.అధికారులపై చర్యలు**

అనుమతులు లేవు అని తెలిసీ చూసీచూడనట్లు వ్యవహరించిన రెవెన్యూ,మున్సిపల్ అధికారులపై తక్షణమే విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి. అనుమతులు లేకుండా కట్టిన ప్రతీ అక్రమ కట్టడాన్ని తక్షణమే సీజ్ చేసి ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలి లేదా కూల్చివేత చర్యలు ప్రారంభించాలి. జిల్లా కలెక్టర్, ఐటీడీఏ ప్రాజెక్ట్ ఆఫీసర్, ట్రైబల్ వెల్ఫేర్ కమిషనర్ తక్షణమే జోక్యం చేసుకుని 1/70 చట్టాన్ని పక్కాగా అమలు చేయాలని ఏజెన్సీ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

Printed , Published and Owned by POLAGONI ALIVELU, and Printed at Smilys Online, 6-7-48, Vanasthalipuram, Shopping Complex, Rangareddy-500070. Telangana State and Published from 17-10-25, Plot No.H.No. 4-136/12, Turkayamjal Journalist Colony, Rangareddy501510, Telangana State. Editor: POLAGONI ALIVELU. PRGI No. TGTEL/25/A3190. Phone No: +91 7989151815